ఆంధ్రపత్రిక

301725

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

THE ANDHRA PATRIKA - MADRAS

సోమవారం 16-7-1962 ★★★ 6 పుటలు 7 నయా పైసలు

ఆంధ్ర ప్రాంతంలో జాయంట్ పట్టాల విభజన; తెలంగాణాలో సర్వే

పథకాలు మంజూరైనట్లు రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడి

శాసనసభలో రెవిన్యూ, జిల్లాపరిపాలన, జమీందారీ పరిహారం పద్దుల ప్రతిపాదన

అప్పులు, శిస్తుబకాయిలక్రింద 5½ కోట్లు వసూలు: కొలేరు భూముల కౌలువిషయంలో కలెక్టర్లకు అధికారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ జులై 16:

ఆంధ్రప్రాంతంలో జాయంటు పట్టాలు విభజించటానికి ప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరు చేసిందనీ, తెలంగాణాప్రాంతంలో సబ్ డివిజన్ పనులు కూడా త్వరితగతిన పూరిచేయటానికి చర్యలు తీసుకుందని రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

ఆంధ్రప్రాంతంలో అమలులో ఉన్న సర్వే నూతాలు ఆధారంగా తెలంగాణాప్రాంతం మొత్తాన్ని సర్వే చేయించటానికి ప్రభుత్వం విరోధ పథకాన్ని మంజూరు చేసిందనీ, శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడించారు. అయితే గానూ 10, 12 సంవత్సరాలలో నాలుగైదు రూపాయిలు ఖర్చు కాగలదని ఆయన వెల్లడించారు.

రెవిన్యూశాఖ పద్దులు ప్రతిపాదిస్తూ రామచంద్రారెడ్డి ఈ క్రింది రెండు పథకాలు కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పడించారు.

(1) 16.5 లక్షల వ్యయంతో హైదరాబాదు-సికిందరాబాదు నగరాల పూర్తి సర్వే

(2) జాగీర్దు విభాగం ఎడమ కాల్వ క్రింగల్సు ప్రాంతాలను తిరిగి సర్వే చేయించటం. ఆంధ్రప్రాంతి పద్ధతిన తెలంగాణా ప్రాంతాన్ని సర్వే చేయించే పథకానికి ఇది నమూనా పథకం కానుంది.

జంటనగరాల సర్వే విషయంలో ప్రథమిక ఏర్పాట్లు జరుగుతున్నట్లు మంత్రి వెల్లడించారు.

భూమి రెవెన్యూ పద్దు క్రింద 8,26,01,400 రూపాయలు, జిల్లాపాలన, చిల్లరపద్దులక్రింద 6,00,89,000 జమీందార్ల పరిహారంపద్దు క్రింద 1,17,06,000 రూపాయలూ మంజూరు చేయమని కోరుతూ మంత్రి రెవిన్యూ పద్దులను ప్రతిపాదించారు.

శ్రీ రామచంద్రారెడ్డి రాష్ట్రం మొత్తం ఆదాయంలో భూమిశిస్తువల్ల వచ్చేది ఎనిమిదవవంతు వుంటుందని అన్నారు. 1962-63 వ సంవత్సరంలో రాష్ట్రం మొత్తం ఆదాయం 111.21 కోట్ల రూపాయలు అయితే, భూమిపై వచ్చేఆదాయం 12.85 కోట్ల రూపాయలు అని అంచనా వేయబడింది.

వ్యవసాయేతర కార్యక్రమాలకు వినియోగించబడుతున్న భూములపై లెవీ విధించి పద్ధతిని పంస్కరించటానికి వ్యవసాయేతర భూముల అసెస్మెంటు బిల్లును గత శాసనసభలో ప్రవేశపెట్టటం జరిగింది. ఆ శాసనసభ పరిశీలనకు సంయుక్త ప్రవేశపెట్టిన సంఘం నివేదికనుకూడా సమర్పించటం జరిగింది. అయితే ఆ శాసనసభ సమాప్తం కావటంతో ఆ బిల్లుకు కూడా కాలదోషం పట్టింది. ఆ తరువాత రాష్ట్రాలు కమిషన్ను ఏర్పాటు చేయటం జరిగింది. భూమిశిస్తు విషయంలో సమగ్రమైన కోడ్ తయారు చేసే పనిని ఆ కమిషన్ చేపట్టింది. కాలదోషంపట్టిన బిల్లులోని మాత్రలను తిరుమార్పులతో ఈ కోడ్ లో చేర్చాలనుకుంటున్నారు.

తిక్కొట్టి ఋణాలు: 1960 ఆగస్టు 15 వ తేదీనుండి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనూ తిక్కొట్టి ఋణాల మంజూరు, వాటిని తీర్చే వసూలు చేసే విషయంలో ఒకేవిధమైన పద్ధతి నమలు చేయటం జరిగింది. భూమి అభివృద్ధి ఋణాలు, వ్యవసాయదారుల ఋణ చట్టాలక్రింద 1962-63 లో 55 లక్షల రూపాయలను కేటాయించటం జరిగింది. పంపుపెట్లు వేయటానికి సంబంధించిన నిబంధనలక్రింద 40 వేల రూపాయలు, వ్యవసాయ పరికరాల కొనుగోలుకు 40 వేల రూపాయలు వ్యవసాయ పరికరాల కొనుగోలుకు 10 వేల రూపాయలు ఋణాలుగా యివ్వటానికి కేటాయించటం జరిగింది.

రాష్ట్ర అరిక సదుపాయాలను పెంపొందించుటకు భూమిశిస్తు బకాయిలు, తిరిగి రాబట్టవలసిన ఋణాలు వసూలు చేసేందుకు 1962 మే నెలలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టటం జరిగింది. 1962 జూన్ 30 వ తేదీతో కార్యక్రమము పూర్తి అయింది. ఈ కార్యక్రమంవల్ల 5.25 కోట్ల రూపాయలు వసూలు అయింది.

భూముల కేటాయింపు: అంగీకారాలలో ఉన్న బంజరుభూములు లన్నిటినీ వీలైనంత త్వరగా కేటాయించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 1960 లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. అవసరమైన జిల్లాలన్నిటిలోనూ యిందుకు గాను ప్రత్యేక రెవిన్యూ, సర్వే సిబ్బందిని నియమించటం జరిగింది.

1962 జూన్ 30 తరువాత అదనపు సిబ్బందిని తొలగించటం జరిగింది. మిగిలి ఉన్న పనిని జిల్లాలలోఉన్న మామూలు రెవెన్యూ సిబ్బందికి అప్పగించటం జరిగింది. పని త్వరగా కావాలని వారి వారికి చెప్పారు. ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిన కాలంలో 1962 మే 15 వ తేదీవరకూ 10.88 లక్షల ఎకరాలను ప్రత్యేక సిబ్బంది పంపిణీ చేయగలిగింది.

నిర్మాణంపనియం ఆలోచన ఉన్న ప్రాజెక్టులక్రింద భూములను కేటాయించటంపై అంతు విధించరాదని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కృష్ణా బ్యారేజీక్రింద కృష్ణా గుంటూరు జిల్లాలలోఉన్న బంజరు కేటాయింపుకూడనీ, బహిరంగవేలంలో విక్రయించటాన్నికూడనీ నిలిపి వేయాలనీ, కొత్త ఆక్రమణలను అనుమతించరాదనీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ విషయంలో ఒక నివేదిక సమర్పించమని రెవిన్యూబోర్డుకు కోరటం జరిగింది. నివేదిక అందిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకోగలదు.

రాజకీయ బాధితులకు సహాయం: రాజకీయ బాధితులుగా ఆమోదించబడిన వారికి ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలలో ఎకరాలు మాగాణీ కానీ, 10 ఎకరాల మెట్టగానీ యివ్వాలనీ, రాయలసీమ ప్రాంతమైతే 15 ఎకరాల మెట్ట యివ్వాలనీ నిర్ణయమైంది. రాజకీయ బాధితుల దరఖాస్తుల విషయంలో పొరపాటు జరిగినా, లేక అయా కేసులను రాజకీయ బాధితుల పథకాలసంఘం పరిశీలించక పోయినా అయా సందర్భాలలో 1959 ఆగస్టు 15 వ తేదీ లో పునర్దరఖాస్తులను పునరుద్ధరించవలసి ఉంటుందని ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేసింది. దరఖాస్తులు గోలుమాలయిన సందర్భాలలో ఆంధ్రప్రాంత రాజకీయ బాధితులకు సహాయం చేయటాని కీ చర్యలు తీసుకోబడింది.

ఆలయాలలో ఉన్న శాసనాలు: రాష్ట్రం మొత్తంలో గల భూదాన గ్రామదాన భూముల పంపిణీ విషయంలో ఒక శాసనాన్ని ప్రవేశపెట్టటానికి ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నది. త్వరలోనే శాసనసభలో కొత్త శాసనం ప్రవేశపెట్టబడగలదని ఆశిస్తున్నారు. 1958 లో ప్రవేశపెడదామని ఆలోచించిన పాతబిల్లుకు పాత శాసనసభ ఆంతరించటంతో కాలదోషం పట్టిందని మంత్రి వివరించారు.

లంకభూముల విషయం ప్రస్తావించి వ్యవసాయ ఉత్పత్తులధరలు పెరుగటం దృష్ట్యా వ్యవసాయ భూలీజు సహకార సంఘాలు చెల్లించదగిన కౌలు మొత్తాలను 40 శాతం పెంచవలసిందనీ తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి కృష్ణా, గుంటూరు జిల్లాలకు 1962 ఫసలీ కౌలు వసూలు 1962 ఆగస్టు 15 వ తేదీ లోపు పునర్దరఖాస్తులను పునరుద్ధరించవలసి ఉంటుందని ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేసింది. దరఖాస్తులు గోలుమాలయిన సందర్భాలలో అ

భారత ప్రభుత్వము

ఆహార, వ్యవసాయమంత్రిత్వశాఖ

ఒక శాశ్వతిక అసిస్టెంట్ ఉద్యోగానికి షెడ్యూలు తెగల అభ్యర్థులనుండి మాత్రమే దరఖాస్తులను రీజనల్ డైరక్టర్ (ఫుడ్) దక్షిణ రీజియన్ నెం. 20 లజ్ అవెన్యూ, మైలాపూర్, మద్రాసు 4 వారిచే తేదీ 31-7-62 వరకు కోరబడుచున్నవి. జీతం: రు 210-10-290-15-320-ఇబి-15-425 మరియు మామూలు భత్యములు. అవశ్యకమైన అర్హతలు: సైన్సునందు డిగ్రీ, వ్యవసాయమునందలి డిగ్రీ వుండి నమంచిది. అదన అర్హతలు: ఆహారధాన్యముల ఫిజికల్ అనాలిసిస్‌నందు 3 సం॥ రముల అనుభవము. వయస్సు: 33 సం॥ లకు తక్కువ. ప్రభుత్వ ఉద్యోగులు తమ అధికారులద్వారాను, ఇతరులు వారి యొక్క ప్రాంతీయ ఉద్యోగసాధక కేంద్రములద్వారాను దరఖాస్తు చేయాలి. కోరినప్పుడు అభ్యర్థులు మద్రాసులో ఇంటర్వ్యూకు హాజరగుటకు సిద్ధముగా వుండవలెను. DA-2302(12)/62

ఏ ఎస్.సి. కంట్రాక్టర్ల రిజిస్ట్రేషన్

ప్రకటన

సికింద్రాబాదునందలి రక్షణ సర్వీసులకై తాజాపనులు అనగా కూలీ, కాళ్లు, గుడ్లు, చెవులు, కూరగాయలు, పట్టు బంగాళాదుంపలు, ఉల్లి, పల్లుల్లిపాయలు, ఎరియేటెడ్ వాటర్, ఐస్ (ఎం ఎం) వంటివారకు, పొగ్గు మరియు కొట్టిన సున్నం సరఫరాచేయుటకు నమ్మకముగల వ్యక్తులనుండి మరియు కాంట్రాక్టులో ఆసక్తి వున్న కంపెనీలనుండి ఎ.యస్.సి. కంట్రాక్టర్లుగా రిజస్టరుచేసుకొనుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

వెంటనే క్రిందివివరములతో దరఖాస్తులు, డిప్యూటీ అసిస్టెంటు డైరెక్టర్ రేషనా మరియు సరఫరాశాఖ, హెడ్ క్వార్టర్స్, సికింద్రాబాద్ స్టేషన్, సికింద్రాబాదు-10కి తప్పక దరఖాస్తులు చేరవలెను.

(ఏ) దరఖాస్తుదారుని పూర్తి పేరు, చిరునామా (బి) రిజస్ట్రేషన్ చేయగోరిన పనులు & స్టేషనులు (సి) పూర్వపు అనుభవము (డి) ఆదాయపుపన్ను వేయబడి కట్టుచున్నారా.

అడిగినప్పుడు దరఖాస్తుదారుడు తన ఆస్తివివరములు, ఆదాయపుపన్ను సర్టిఫికేటు పూర్వము చెల్లించిన పొమ్ము వివరములతో తప్పక చూపవలెను.

మామూలు కాంట్రాక్టులు క్రింది విధముగా ముగింపబడును:

(ఏ) అర్థసంవత్సరం: పళ్ళు, కూరగాయలు, బంగాళాదుంపలు మరియు ఉల్లిపాయలవంటి ఋతువులకు సంబంధించిన వస్తువులు.

(బి) సంవత్సరము: (ఏ) లో వివరించిన వస్తువులు కాకుండా మిగిలిన అన్ని వస్తువులు.

ఇతర వివరములు ఏమైనవుంటే పై అభీసరుబద్ధనుండి తెలుసుకొనవచ్చును.

DA-320(1)/62

అఖిల భారత పోటీ

కుటుంబ నియంత్రణముపై

ఛాయా చిత్రాలు, వర్ణచిత్రాలు, వ్యంగ్య చిత్రాలకు.
ఈ పోటీలో వృత్తిరీత్యా కళాకారులు, ఎడ్వర్ టైజింగ్ సంస్థలు మాత్రమే పాల్గొనవచ్చును

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, కేంద్రప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖవారు కుటుంబ నియంత్రణముపై విద్యావిషయిక ప్రచారం కోసం పై పోటీకి (ఏ) ఛాయా చిత్రాలు, (బి) వర్ణచిత్రాలు (వాటర్ కలర్, తైలవర్ణ) మరియు (సి) వ్యంగ్య చిత్రాలు పంపించవలసినదిగా ఆహ్వానిస్తున్నారు. ఈ చిత్రాలు మౌలికమైనవిగాను, భారతదేశ పరిస్థితులకు తగినవిగాను వుండి, పోస్టర్లు, ముఖచిత్రాలు డిజైన్లు, కరపత్రాలు, స్లైడ్లు తయారుచేయడానికి తగినవిగా వుండాలి.

కుటుంబ నియంత్రణ ప్రచారానికి ఈ చిత్రాలు ఎంతవరకు ఉపయోగించగలవో ఈ క్రింది లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని పరీక్షింపబడతాయి:—

సంపూర్ణ జీవితానికి
తల్లి ఆరోగ్యానికి,
పిల్లలను ప్రేమతో, ఆప్యాయతతో శ్రద్ధగా పెంచి వారిని బలవంతులుగా, ఆరోగ్యవంతులుగా చేయడానికి,
మంచి విద్య, ఉజ్జ్వలమైన భవిష్యత్తు పిల్లలకు కలుగజేయడానికి,
కుటుంబ సంక్షేమానికి, ఆనందానికి, జీవన ప్రమాణాలను పెంచి,
ఇతోధికమైన విద్య, తిండి, బట్ట, గృహవసతి కలుగజేయడానికి,
నవజీవనముపై ఆసక్తిని కలిగించడానికి,
ఎడం, ఎడంగా పిల్లలను కనడంద్వారా తల్లి ఆరోగ్యానికి,
పిల్లల సంరక్షణకి, వ్యక్తిత్వాన్ని పెంపొందించడానికి—
ఒక క్రమపద్ధతిని రూపొందించుకొని కుటుంబ నియంత్రణ పద్ధతిని అమలు పరచుకోవాలి.

ప్రతి వర్గానికీ మూడు బహుమతులు

1 వ	బహుమతి	రూ. 1500
2 వ	బహుమతి	రూ. 1000
3 వ	బహుమతి	రూ. 500

పైన చెప్పిన (ఏ), (బి), (సి) వర్గాలలో ప్రతివర్గములోనూ అత్యుత్తమమైనవిగా నిర్ణయింపబడిన మూడు చిత్రాలకు బహుమతి లభిస్తుంది.

బహుమతి నిర్ణాయక సంఘముయొక్క నిర్ణయమే తుదినిర్ణయము. బహుమతి పొందిన చిత్రాలు భారత ప్రభుత్వముయొక్క ఆస్తి అవుతాయి.

బహుమతికి పంపే ప్రతి చిత్రాన్ని తగిన విధంగా 'మౌంట్'చేసి, ప్యాక్‌చేసి పంపాలి. అది పోయినా, పాడైనా, భారత ప్రభుత్వము బాధ్యత వహించదు.

బహుమతికి పంపే చిత్రాలు ఈ క్రింది సైజులో వుండాలి.

(ఏ) ఛాయా చిత్రాలు: 10"×30" తిరిగి అచ్చువేయడానికి వీలుగా 'గ్లాసీ ప్రింట్స్' అయివుండాలి.
(బి) వర్ణ చిత్రాలు: 20"×30"
(సి) వ్యంగ్యచిత్రాలు; ఒక్కచిత్రమైతే 20"×30" అడ్డముగా, పరుగుగా వేసినవైతే 5"×20" ముక్కలు.

పోటీకి పంపే ప్రతిచిత్రముతోనూ "4×6" తెల్లని కార్డుమీద పోటీదారు పేరు, చిరునామా, చిత్రముయొక్క శీర్షికలేక 'స్లోగన్', చిత్రముయొక్క ధర పైపు చేసి, పంపాలి. కవరుపైన "కుటుంబనియంత్రణముపై అఖిలభారతపోటీ" అనియు, మీరు పంపిన చిత్రము ఏ విభాగానికి/వర్గానికి చెందినదో ఉ॥ కుటుంబనియంత్రణముపై అఖిలభారతపోటీ: ఛాయాచిత్రాలు, అనియు పెద్దఅక్షరాలతో వ్రాయాలి

పోటీకిపంపేచిత్రాలు చేరవలసిన ఆఖరుతేదీ: 1962 సెప్టెంబరు 15

పోటీకిపంపే చిత్రాలను ఈ క్రింది చిరునామాలకు పంపాలి ది డైరెక్టర్, ఫామిలీప్లానింగ్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్తు సర్వీసెస్, న్యూఢిల్లీ

DA-62/2[illegible]

ఉద్యోగాల రిజర్వేషన్

మద్రాస్ నిబంధనలు

హైదరాబాద్, జూలై 18: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభలో శ్రీ జి. రామారావు ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఉద్యోగ నియామకాల విషయంలో సమస్త మద్రాసు రాష్ట్రంలో అనుసరించిన నిబంధనలు అమలు జరుగుతున్నట్లు, శాశ్వతిక ఉద్యోగాల విషయంలో కొన్నిమార్పులతో నిబంధనలు అమలు జరుగుతున్నట్లు చెప్పారు.

పోలియోవ్యాధి కేసులు

రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులలో 1961-62 లో 1100 పోలియో కేసులకు చికిత్స జరిగిందని అందులో 1009 నయమైనాయని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ నేడు శాసనసభలో శ్రీ రాజగోపాల నాయుడుకు తెలియజేశారు. పోలియోమందును కులభముగా అందు బాటు చేస్తామన్నారు.

పరిషత్ ప్రధానోపాధ్యాయుల పదవీకాలం

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు పి. వెంకటేశ్వర్లు ప్రశ్నకు సమాధానము ఇస్తూ కృష్ణాజిల్లాలో ఈ సంవత్సరము జిల్లా పరిషత్ వున్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయు పదవినుండి విరమించిన వారి పదవీ కాలమును పొడిగించే ఆలోచన లేదని చెప్పారు.

"అమ్మకమునకు సిద్ధముగా నున్నది ఆంధ్ర - కన్నడ కోశిని

దీని సహాయమువల్ల ఆంధ్రులు కన్నడమును, కన్నడమువారు ఆంధ్రమును సులభముగా నేర్చుకొనవచ్చును. 100 పుటల పుస్తకం వెల రూ. 1-50 న. పై. క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును. సరస్వతి బుక్ డిపో, తేరుబజారు, బల్లారి."

మెడికల్ కాలేజి, వరంగల్

నోటీసు

రీజినల్ మెడికల్ కాలేజి వరంగల్లు నందు బి. పి. సి. లో ప్రవేశముగోరు అభ్యర్థులు, వరంగల్ మెడికల్ కాలేజి లో 23-7-62 సోమవారం ఉ॥ 10 గంటలకు సెలెక్షన్ కమిటీముందు, ఇంటర్వ్యూకు హాజరుకాగోరడమైనది.

ఈ విషయమై లోగడ పత్రికలలో ప్రకటించిన ప్రకటన దనుసరించి ఈ ప్రకటన చేయడమైనది.

టి. లక్ష్మీనారాయణ,
ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి & ప్రిన్సిపాల్,
14-7-62.

క్రీడారంగం

ఫ్రేజర్, ఎమర్సన్‌ల ఓటమి: కృష్ణన్, బ్రిటాంయ్‌ల గెలుపు

ఆంట్వెర్ప్ పోటీల సెమి ఫైనల్సులో

ఆంట్వెర్ప్, జూలై 15:

భారత మేటి ఆటగాడు శ్రీ రామనాథన్ కృష్ణన్ నిన్న నిక్కడ అంతర్జాతీయ లాన్ టెన్నిస్ టోర్నమెంటు సింగిల్స్ పోటీలలో వింబుల్డన్ సెమిఫైనల్సు చేరిన ఆస్ట్రేలియా ఆటగాడు శ్రీ నీల్ ఫ్రేజర్‌ను 6-4, 6-1 గేములతో ఓడించి ఫైనల్ చేరుకొన్నారు.

ఇంకొక సెమిఫైనల్సులో లెజియన్ ఆటగాడు శ్రీ జాక్ బ్రికాంట్ ఆస్ట్రేలియా ప్రముఖ ఆటగాడు శ్రీ రాయ్ ఎమర్సన్‌ను 6-2, 6-8, 6-2 గేములతో ఓడించారు.

బ్రిటన్‌పై ఇటలీ గెల్పు: డేవిస్‌కప్ పోటీలో

మిలాన్, జూలై 14: డేవిస్ కప్ టెన్నిస్ ఐరోపామండలం సెమిఫైనలులో ఇటలీ బ్రిటన్‌పై 3-0 మ్యాచీలతో ఆధిపత్యం వహించింది.

మిగిలిన రెండు మ్యాచీల ఫలితంఎలా వున్నా ఇటలీకి అంతిమవిజయం దక్కినట్లు.

రంజీ పోటీలలో ఉమ్రిగర్

తన విరమణపై వివరణ

బొంబాయి, జూలై 14: భారత ప్రముఖ టెస్టు క్రికెట్ ఆటగాడు శ్రీ పాలీ ఉమ్రిగర్ నేడొక ప్రకటన చేస్తూ తాను టెస్టుమ్యాచ్‌లనుంచి మాత్రమే విరమిస్తున్నానని దేశివిదేశ ప్రధానమ్రేణి పోటీలనుంచి తప్పుకొనడంలేదని రంజీ పోటీలలోను, మండలిక పోటీలలోను పాలొంటానని విశదపరిచారు.

తనకుతెరచు వెన్నుపోటు వస్తున్నదని లండన్‌లో ఒక డాక్టరుయిచ్చిన సలహా దనుసరించి ఫైనల్సులో పాల్గొనడం చేశానని అన్నారు. ఐదురోజుల టెస్టు పోటీల క్రీడకు తట్టుకోలేనని ఆయన పేర్కొన్నారు.

సికింద్రాబాద్ సోకర్ జట్టు గెలుపు

మధుర, జూలై 14: నేడిక్కడ రాజాబాఫర్ ప్రారక రోలింగ్ కప్ ఫుట్‌బాల్ పోటీలలో సికిందరాబాద్ టీము ఇ ఎమ్. ఇ. సెంటర్ విరూత్ నగర్ జట్టు ఆర్. డి. ఎఫ్. ఏ పై 2-1 గోలులతో గెలుపొందింది.

ఇ. ఎమ్. ఇ. ఈ విజయంతో కార్యర్టర్ ఫైనల్సు చేరింది.

విభజనకాదు విమోచనం

మద్రాసు జిల్లా మహాసభలో డి. యం. కె నాయకుల ఉద్ఘాటన

మద్రాస్, జూలై 14: ద్రవిడమున్నేట్రకజగము విభజన వుద్యమంకంటే విమోచనవుద్యమం అని లోక్‌సభలో డి. యం. కె. నాయకుడు శ్రీ కె. మనోహరన్ నేడు ఇక్కడ అన్నారు.

కోడంబాకంలో మద్రాస్ జిల్లా డి. యం. కె మహాసభ రెండవరోజు సమావేశములో మాట్లాడుతూ దక్షిణాది విమోచనముకు పాటుపడుటకు వీలుగా రాజ్యాంగమును మార్చాలని కోరారు. సమావేశానికి శ్రీ సిద్ధిక్ భాషా అధ్యక్షత వహించారు.

ద్రవిడ మున్నేట్ర కజగము చర్యలను దేశద్రోహచర్యలనడము అర్థరహితమని కారణం ఉత్తరాది ఆధిపత్యమునుండి విమోచన పొందుటకు ప్రయత్నము దోషము కాదని శ్రీ మనోహరన్ అన్నారు. ప్రత్యేక ద్రవిడనాడు స్థాపనను ఎవరూ అడ్డలేరన్నారు. ఘనా అల్జీరియా, ఆఫ్రికాలవలే ద్రవిడనాడు కూడా విమోచనపొందాలని అన్నారు.

శ్రీ వి. ఆర్. నేడుంచెజియన్ మాట్లాడుతూ గత ఎన్నికలలో డి.యం.కె. కు ఓటుచేసిన 84 లక్షలమంది ప్రత్యేక ద్రవిడనాడు సిద్ధాంతమును అంగీకరించారన్నారు. బలప్రయోగముద్వారా ప్రభుత్వము ఈ వుద్యమాన్ని అణచలేరని అన్నారు.

శ్రీ చెజియన్ యం. పి., కె. ఎస్. మణి, అంబలగన్, శ్రీమతి చేలమ్మయార్, కుమారి పద్మగణం ప్రభృతులు మాట్లాడారు.

చేనేత సహకార విక్రయ సంఘం

ఆకివీడు, జూలై 13: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం తాలూకా ఆకివీడు శ్రీ వీరభద్ర చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘానికి క్రింది సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడినది

శ్రీయులు వావిలాల రాధాకృష్ణమూర్తి (అధ్యక్షుడు), మోరా వీరభద్రుడు (ఉపాధ్యక్షుడు), గుత్తికొండ రాజు, పడ్డిచిన వీరన్న, పాపి కోటి మహాలక్ష్మి, బోపే వరదన్న, [illegible]

కనిగిరి బ్లాకులో వనమహోత్సవాలు

కనిగిరి, జూలై 11:—నెల్లూరుజిల్లా కనిగిరి బ్లాకులో ఈనెల 1 వ తేదీనుండి 7 వ తేదీవరకు బి. డి. వో. శ్రీ జి. వాగేశ్వరరావు అధ్వర్యములో 13 వ వన మహోత్సవ వారోత్సవాలు జరుపబడినవి. కనిగిరిలోని గ్రామసేవకులున్న గ్రామాలలోని పాఠశాలలు, ఇతర కార్యాలయాల ఆవరణలలోను కైతులతోటలలోను దరిసిన నిమ్మ మొదలైన మొక్కలు నాటారు. ఈ వారోత్సవముతోబాటు స్లైడ్ సినిమా వారాము కూడా జరుపబడినది. బ్లాకులోని వివిధ గ్రామాలలో వెయ్యి స్లైడ్ సినిమా మొక్కలు నాటబడినవి.

కోసిగిలో

పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ పి. వో. నత్యనారాయణ పురవీధులలో మొక్కలునాటి గత 6 వ తేదీ వన మహోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. సమితి ఉద్యోగులు మొక్కలను నాటి పెంచవలసిన బాధ్యతను గ్రామాలలో ప్రచారం చేయాలని బహిరంగసభలో శ్రీ నత్యనారాయణ చెప్పారు. శ్రీయుతులు భీమారావు, రామారావు, బి. డి. వో. గార్లు వనమహోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

పర్చూరు బ్లాకు

పర్చూరు బ్లాకులోని గ్రామాలన్నిటిలో బి. డి. వో. శ్రీ వనపుల్లేటి సత్యనారాయణరావు, వ్యవసాయ విస్తరణశాఖాధికారి శ్రీ దామోదరాంబాబు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు శ్రీ ఇ. సత్యనారాయణరావు, శ్రీ కొండా సుబ్బారావు, శ్రీ కుందుర్తి వేంకటేశ్వర్లు, తదితర ప్రముఖులు చేవ, గానుగ, చింత, నగర కేసరి మొదలైన మొక్కలునాటి వనమహోత్సవం జరిపారు.

బందరులో ఓవర్‌సీస్ బ్యాంకు బ్రాంచి

బందరు, జూలై 11:—ఇక్కడ కొత్తగా ఏర్పాటు చేయబడిన ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు బ్రాంచికి కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

బ్యాంకు సీనియర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రావుబహదూర్ శ్రీ ఎస్. ఆర్. వై. అరసు అతిథులకు, ఆహూతులకు స్వాగతం చెబుతూ, త్వరలో విశాఖపట్నంలో కూడా ఒక బ్రాంచి కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు.

శ్రీ పి. మృత్యుంజయరావు వందనం సంతరం స్థానిక బ్రాంచి ఏజెంటు శ్రీ చతుర్వేదుల అనంతమూర్తి వందన సమర్పణ చేశారు.

స్కౌట్ మాస్టర్ల, గ్లయిడ్ కెప్టన్ల శిక్షణ శిబిరము

బందరు, జూలై 11: జూన్ 30 వ తేదీన ప్రారంభించబడిన పై శిబిరము నిన్నటితో ముగించబడినది. ఈ సందర్భంగా కలెక్టరుశ్రీ ఎస్. ఎ. కరీం అధ్యక్షతన జరిగిన సభలో శిక్షణ పొందిన 32 మంది బాలురకు, 52 మంది బాలికలకు శ్రీమతి కరీం యోగ్యతాపత్రాలు అందజేశారు.

అసిస్టెంట్ స్టేటు కమిషనర్ శ్రీ మద్దూరి శేషాచలం స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ మద్దూరి వెంకట సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

మద్రాస్‌కు శ్రీరఘురామయ్య రాక

మద్రాసు, జూలై 15: రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇవాళ ఉదయం కలకత్తా మెయిల్లో గుంటూరునుండి ఇక్కడికి వచ్చారు. మద్రాసు, పాంత నేతాని, తదితర సైనికోద్యోగులే గాక పలువురు ప్రముఖులు మిత్రులు సెంట్రల్ స్టేషనువద్ద వారికి స్వాగతము చెప్పారు.

శ్రీ రఘురామయ్య రేపు సాయంత్రమువరకు వుండి 17 వ తేదీ ఉదయం బెంగుళూరు కార్యక్రమం రద్దుచేసుకొని సరాసరి ఢిల్లీ వెడతారు.

శ్రీ రఘురామయ్య ఈ మధ్యాహ్నం విమాన వాహకనౌక "విక్రాంత్"ను దర్శించారు. రేపు ఉదయం అవడి "ట్యాంక్" ఫ్యాక్టరీ నిర్మాణస్థలాన్ని చూస్తారు.

స్కూల్ ఫైనల్ పరీక్షలో నూటికి నూరు మంది విజయం

సంగం జాగర్లమూడి హైస్కూలు ప్రతిభ: ఉపాధ్యాయులకు గ్రామస్థుల సన్మానం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూలై 14: ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలలో తమ పాఠశాలకు నూటికి నూరుశాతం విజయం సాధించినందుకు, వాచర్లు లేకుండా పరీక్షలు నిర్వహించినందుకు సంగం జాగర్లమూడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుణ్ణీ, ఇతర అధ్యాపకులనూ వేణెండ్ల గ్రామీణులు నిన్న హాయంత్రం యిక్కడ జరిగిన సభలో సన్మానించారు.

సన్మాన సభకు శ్రీ బి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. కాతి వెంకయ్య చౌదరి స్మారకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. రాజ బాపయ్యను శ్రీ పి. వి. సుబ్బారావు సభికులకు పరిచయం చేశారు.

పంచాయతీబోర్డు తిరపున శ్రీ ఎం. రంగయ్య స్వాగతప్రశస్తి చదివారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల పక్షాన శ్రీ దీక్షితులు సన్మానపత్రం సమర్పించారు. శ్రీ పి. వి. సుబ్బారావు తాము గౌతమ బుద్ధునిపై వ్రాసిన పాటకాన్ని శ్రీ రాజబాపయ్యకు అంకితం చేశారు.

ఈ సభకు గుంటూరు విజయవాడ, తెనాలి మున్నగు సమీప పట్నాలనుండి అనేక ప్రముఖ విద్యావేత్తలు అధికారులు వచ్చారు.

శ్రీ రామచంద్రరావు తమ అధ్యక్షోపన్యాసంలో ఉపాధ్యాయునికి సన్మానం జరగటంఎప్పుడో కాని జరుగదని, ఆ సందర్భాన్ని చూచి గర్విస్తున్నామనీ, ఉపాధ్యాయులు విద్యార్థులలో తప్పులు వెదికే బదులు వారిని ప్రోత్సహించాలని, ఉపాధ్యాయులు తాము పనిచేయాల్సిన సమయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలనీ అన్నారు.

గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ డి. జగన్నాథరెడ్డి ఉత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయుడు తన కర్తవ్యాన్ని గుర్తించి త్రికరణ శుద్ధిగా అంకితం కావటం ముఖ్యమన్నారు. శ్రీ రాజ బాపయ్యను అభినందిస్తూ క్రమ శిక్షణతో బాలురను తీర్చి దిద్దటానికాయనకు తగుబలం చేకూరాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య మనుగడకు బాలురను సుశిక్షిత పద్ధతిలో పెంచాలని అన్నారు. విద్య కంటె ఖర్చుచేసినా అది వృథాకాదని వచ్చే సంవత్సరాలలో విద్యా [illegible] డైరెక్టరు వాచర్లులేకుండా [illegible] నిర్వహించటానికి ప్రయత్నిస్తు[illegible] ఆయన అన్నారు.

శ్రీ టి. ఎస్. పాల్స్ నూరుశాతం ఫలితాలు సాధించటంకన్నా విద్యార్థుల ప్రవర్తన ముఖ్యమని అన్నారు.

కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ కొ. రఘురామయ్య ప్రసంగిస్తూ ఒక ఉపాధ్యాయుని రాష్ట్రపతిగా ఎన్నుకోవటంలో దేశం ఒక ఉపాధ్యాయునికి మహోన్నత సన్మానం చేసిందన్నారు. ప్రజాస్వామ్యంలో పౌరభావం అత్యంత ప్రధానమనీ, చిన్నవాటినుండీ క్రమశిక్షణ అలవాటుచేయాలనీ శ్రీ రఘురామయ్య అన్నారు.

హిందూకళాశాల ప్రిన్సిపాల్ వి. సుబ్బారావు ప్రసంగిస్తూ పాశ్చాత్య దేశాలలో విద్యార్థుల సమానులెందరని వాదర్లు లేకుండా పరీక్షలు జరుపుతారనీ త్వరలోనే ఈ పద్ధతి భారత్‌లో కూడ అమలుజరుగుతుందని ఆశిస్తున్నామనీ అన్నారు. పాఠశాలల ఫీజు వసూలు విషయంలో సుమా స్థానం తొలగించి ప్రయోగాత్మకంగా ఫలితం చూడాలని ఆయన అన్నారు.

తెనాలి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. పి. రెగ్లండ్ మాట్లాడుతూ పరీక్షలు ప్యాసుకావటానికి విద్యార్థులలవలంబించే అవినీతి మార్గాలను వివరించారు. ఉద్యోగానికి పరీక్షే ప్యాసుకావాలని ప్రభుత్వంపట్టు బట్టటం వల్లనే విద్యార్థులీ పనిచేస్తున్నారన్నారు. విద్య ఆర్థికకోణ వ్యక్తిత్వ సమపారిజనకు దోహదం చేయాలనీ ఆయన అన్నారు.

శ్రీ రాజ బాపయ్య తమ సమాధానంలో తమ సహచరుల సహకారంతోనే తమ పాఠశాలకు నూరుశాతం విజయాన్ని ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షలలో చేకూర్చగలిగామనీ. పరీక్షలు నిర్వహించగలిగామనీ అన్నారు. ఈ విషయంలో రవాచరులకు తగు ఘనత ఉందని ఆయన అన్నారు.

తాము ప్రవేశపెట్టిన పద్ధతులు వివరిస్తూ పోస్టు కార్డులు కవరూ, సాంపులు ఒక పెట్టెలో పెట్టేవారమనీ, అందులో తగుధనం ఉంచి విద్యార్థులు తమకు కావలసినవి తీసుకుంటుంటే వారనీ అన్నారు.

ఉపాధ్యాయుల పక్షాన శ్రీ వెంకటరమణ సమాధాన మిచ్చారు.

శ్రీ రాజ బాపయ్యకూ, ఆయన సహచరులకూ [illegible] సభ కరుదెంచిన [illegible] వందన సమర్పణ [illegible]

అఖిల భారత చైనా ఉభయ సేనల ఉపసంహరణం

శాంతికి భారత రాష్ట్రపతి పాదన: చైనాకు పంపిన లేఖ వివరాలు

న్యూఢిల్లీ, జూలై 14:

ప్రస్తుతం ఉత్తరలద్దాఖ్‌లోఉన్న ఉద్రిక్త పరిస్థితి సడలించాలంటే భారత దేశపటాలకు 1956 లో చైనా ప్రచురించిన దేశపటాలకు మధ్యనున్న ప్రదేశంలో, భారత చైనాదళాలు ఉండరాదని, అవి అయా సరిహద్దులకు తరలిపోవాలని భారతప్రభుత్వం జులై 11 న చైనాకు పంపిన లేఖలో తిరిగి రాజీ పతిపాదన చేసింది. శాంతిని ఆశించిచేసిన ఈ ప్రతిపాదన ఉభయదేశాలకూ గౌరవప్రదమని ఉద్ఘాటించింది.

[ఈ లేఖాంశాలు బాలామటుకు నిన్ననే ప్రచురించాం. మిగతా భాగాలు ఇక్కడ పొందుపరుస్తున్నాం. —సం॥]

"అప్పటివరకు ప్రచురింపబడిన చైనా పటాలలో సరిహద్దు పరిగానే చూపబడింది. 1893 లో చైనా మంత్రి హంగ్-లీ-చెన్ ఒక పటాన్ని బ్రిటిష్ ప్రతినిధికి సమర్పించారు. అందులో భారత్ - చైనా సరిహద్దును పేర్కొన్నారు. 1917 లో చైనా తపాలశాఖ ప్రచురించిన పదేశ పటం ఆతరువాత చైనాలో అధికారం పూర్వకంగా వాడుతూవచ్చిన పటం సంప్రదాయమయిన సరిహద్దును సరిగానే చూపుతూ వచ్చింది. చైనా ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సరిహద్దును మన్నించింది. 1950 ఆగస్టులో చైనా సరిహద్దును స్థిరం చేయాలని ఒకసూచన చేసింది. ఇందుకు భారతప్రభుత్వం సమాధానమిస్తూ గుర్తింపబడిన సరిహద్దును భంగపరచరాదని తెలిపింది. 1961 సెప్టెంబరు 27 న చైనా ప్రధాని చౌఎన్‌లై టిబెట్ విషయంలో భారత-చైనాలకు సరిహద్దుతగాదాలేదని భారత రాయబారికి స్పష్టంచేశారు."

"1954 వప్పందం సరిహద్దు సమస్యను పట్టించుకోలేదు. ఎందుకంటే అప్పుడు టిబెట్ విషయంలో రెండు దేశాల మధ్య సరిహద్దు ప్రశ్న అసలే లేదు. ఇది చైనా దరిమిలా సాగించిన దురాక్రమణ చర్యల యాలంగా తిగాదాగా మారి సమస్య అయి కూర్చున్నది. అప్పటిలో అప్పటికి ఉభయ దేశాల మధ్య వుండిన సమస్యలు పరిష్కరించబడినవి. సంప్రతింపుల ప్రతి దశలోనూ భారతదేశం ఈ సంగతి తెలియజేస్తూనే వచ్చింది. ఇందుకు సాక్ష్యం 1960 ఫిబ్రవరి 12 లేఖలోను, ఆగస్టు 26 లేఖలోను, పేర్కొనబడింది. ఈ విషయమై కదవ దలచుకోలేదని కూడా వెల్లడించబడింది.

"1958 లోమాత్రమే భారతప్రభుత్వం చైనా 1956 లో ప్రచురించిన తప్పు పటాన్ని చైనాదృష్టికి తేవడం జరిగిందన్న చైనావాదన యథార్థాలకువిరుద్ధం. 1954 జులైలో మొదటిసారిగా చైనా ఉత్తర ప్రదేశాలని బారాహోతీవద్ద భారత్ భూభాగంతోముడని వాదించింది. అప్పట్నుంచి భారతదేశం సంప్రదాయమైన సరిహద్దును చైనాదృష్టికి పెక్కుసార్లు తీసుకువచ్చింది. ఆఏడాదే తప్పు పటాలు మళ్ళీ చైనాలో ప్రచురించబడినవి. వాటిని భారత ప్రభుత్వం అక్టోబరులో గమనించింది ప్రధాని స్వయంగా ఈసంగతి చైనా ప్రధాని దృష్టికితెచ్చారు. చైనాప్రధాని సమాధానమిస్తూ ప్రస్తుతపటాలు పాత పటాలు ఆధారంగా ప్రచురించబడినవని తెలిపారు. వాటిని సవరించే తీరిక లేకపోయిందని పేర్కొన్నారు."

"1956-57 లో భారతప్రధాని తిరిగి ఈ తప్పు పటాలను చేతో చర్చల సందర్భంలో ప్రస్తావించారు. 1956 లో ప్రచురితమయిన భారతపటం తేజాపటం మాత్రమే. అందులో సంప్రదాయమైన సరిహద్దును వర్ణించారు. భారతప్రభుత్వం ప్రచురిస్తూ వచ్చిన వాడకంలో వుంచిన ఈ పటాలనుగురించి ఎవిూ తెలియదని చైనా అనడం చాలా విచిత్రంగా వున్నది. నిజానికి వీటిలో కొన్నిటిని పెక్కు సందర్భాలలో టిబెట్‌లోని అధికారులకు అందజేయడం జరిగింది.

అక్సాయిచిన్ ప్రాంతం ఎప్పుడూ చైనా అంతర్భాగమేనని, 1950 లో టిబెట్ సేనలు దానిమీదుగా పాగిపోయినవని చెప్పడం యథార్థాలకు విరుద్ధం. ఈ ప్రాంతం లడఖ్ అంతర్భాగంభారతసార్వభౌమాధికారంచెలాయించబడుతూనే వచ్చింది. 1950 లో చైనా సేనలు దీనిని వాడుకున్న ఆధారం ఏమీలేదు. చైనాపరిపాలన ఇక్కడి ఎన్నడూలేదు. 1875 లో చైనా యింకియాంగ్‌పై పెత్తనాన్ని పోగొట్టుకుంది. 1878 లో తిరిగి సంపాదించినా, దాన్ని దక్షిణహద్దులకు పొడిగించలేక పోయింది."

1954 ఒప్పందం అతిక్రమణ

క్వెన్‌లున్ పర్వతాలలోని సరాగ్ జిల్లాలో హోజలంగర్ కోపాటగ్ కనుమ ప్రాంతాలలో చైనావారు తిష్ట వేసివున్నట్లు 1958 లో నే భారతి గస్తీ దళంవారు కనుగొన్నారు.

భారత్ మైత్రిని అదనుగా చూచుకొని ఆప్రదేశం దాదాపు నిర్జనమైనదని తెలుసుకొని చైనాప్రభుత్వం వారు 1957 నుంచి భారతి భూభాగాన్ని క్రమక్రమంగా ఆక్రమించు కొంటూ రహదారికూడా వేశారు ఇటువంటి నమ్మకద్రోహాన్నిదురాక్రమణను అనుమతించి చైనావారి దురాక్రమణలా వున్న ప్రాంతంవారిదిగా పరిగణించి వీలు లేదు.

"ఈ ప్రాంతాన్ని తమకు విజయగా భారత ప్రభుత్వం యింకా అభిమన్యిస్తున్నది." హక్కువున్నదని చైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో భావించివుండిన పక్షంలో భారతి ప్రభుత్వానికి ఆవిషయం తెల్పివుండవలసింది కాని త

భారత తృతీయ ప్రణాళిక

ఐరోపా విపణిరాజ్యాల సహాయావకాశం

పశ్చిమ జర్మనీలో దేశాయ్ చర్చల ధోరణి

ఫ్రాంక్‌ఫర్ట్ (పశ్చిమ జర్మనీ), జూలై 14: పశ్చిమజర్మన్ ఫెడరల్ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ కార్ల్ బ్లెస్సింగ్‌తో భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ భారత తృతీయ పంచవర్ష ప్రణాళికకు నిధులు సమకూర్చడంపైనే దీక్షగా చర్చించారు.

భారత ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా. డ్యూషే బ్యాంక్ అనే ప్రయివేటుకంపెనీయొక్క బోర్డు అధ్యక్షుడు డాక్టర్ హెర్మాన్ జోస్సెఫ్ ఈ సంభాషణలలో పాల్గొన్నారు.

శ్రీ దేశాయ్ యిక్కడ నాలుగు రోజులు వుంటారు.

జర్మనీ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగంగా ప్రభుత్వపుబ్యాంకు డ్యూషే బుండర్స్‌బ్యాంకును పేర్కొనవచ్చు.

విపణి సమస్యలపై ఆర్థికమంత్రితో చర్చ

బాన్, జూలై 14: ఐరోపా సమష్టి విపణిలో బ్రిటన్ చేరగలపక్షంలో భారత్‌కు ఉద్భవించగల సమస్యలపై జర్మనీ ఆర్థిక వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ లుడ్విగ్ ఎర్హార్డ్‌తో భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న నిక్కడ రెండున్నరగంటలసేపు సంభాషించారు.

చర్చలు ఎట్టి బాధరికం లేకుండా జరిగినట్లు ఆర్థిక వ్యవహారాలశాఖ ప్రతినిధి అన్నారు.

జెనీవానుంచి నిన్న నిక్కడకువచ్చిన శ్రీ దేశాయ్ శాలుగురోజులు వుంటారు.

భారతీయ వస్తువులకు బ్రిటన్‌లో ప్రసుతంకల పదుపాయాలు జర్మనీలో కూడా కలిగితే భారత ఆర్థిక వ్యవహారాలు పొందుతుందని పశ్చిమ జర్మనీ అధికారులకు శ్రీ దేశాయ్ వివరించి చెప్పినట్లు తెలుస్తున్నది.

కార్యాలయ ప్రతినిధి మున్నగు వారు పాల్గొన్నారు. ఆరోజు పంచవర్షాల అమలుకు పాడ్యపదుపాయాలు పూర్తిగా పొందుపడ్డాయని భారత అభిప్రాయమై వున్నట్లు యిక్కడ అనుకుంటున్నారు.

శ్రీ ఎర్హార్డ్ మిక్కిలి సానుభూతి ప్రదర్శించినట్లు యిక్కడ విశ్వసిస్తున్నారు.

మనుష్య విపణి సమస్యల పరిష్కారం నందర్భంలో భారత్ మెమొరాండం ఒకటి రేపటంతర- అందజెయ్యబడినట్లు తెలుస్తున్నది. ముడిపదార్థాలు, తయారీ వస్తువులు మున్నగువాటిపై సమిష్టి విపణిరాజ్యాలు సుంకం విధించడానికి భారత్ కోరుతున్నట్లు కూడా తెలియవచ్చింది.

బాన్‌లో దేశాయ్ కార్యక్రమం

బాన్, జూలై 14: భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఇక్కడకు 200 కిలోమీటర్ల దూరంలో వున్న ఫ్రాంక్‌ఫర్ట్‌కు నేటివుదయం బయలుదేరివెళ్లారు. ఆదివారంనాడు యిక్కడకు తిరిగివస్తారు.

సోమవారంనాడు పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు శ్రీ హెన్‌రిచ్ లుబ్కేను కలుసుకొంటారు. అనంతరం ఆర్థికమంత్రితోను, ఇతర ముఖ్యులతోను భారత ఆర్థిక సహాయసంస్థ వ్యవహారాలు గురించి, సమష్టి విపణి గురించి చర్చలు కొనసాగిస్తారు. రాత్రి రెండింటిలో పారిస్ బయలుదేరతారు. మంగళవారంనాడు ఉదయంవల్లా పారిస్‌లో వుంటారు. ఫ్రెంచి ప్రభుత్వ అధికారులతో చర్చలు సాగిస్తారు.

శ్రీ దేశాయ్ హాలెండులో వున్నప్పుడు ఫిలిప్స్‌ఫ్యాక్టరీ సందర్శించారు.

శ్రీ దేశాయ్ నిన్న పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవహారాలమంత్రిని కలుసుకొన్నప్పుడు భారత్ పశ్చిమ జర్మనీల మధ్య వాణిజ్య వ్యాపారాలలో తీవ్ర వ్యత్యాసం వుంటున్నదని సుంకాలు పూర్తిగా రద్దు చెయ్యాలని లేదా తగ్గించాలని, భారతి ఎగుమతులపై కోటా నిర్బంధాలు తొలగించాలని కోరినట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు సహాయం

భారతీయులపై పాకిస్తాన్ శ్రీ అంక, ఇండోనేషియా తీయులపై కూడా నిర్బంధాలు తొలగించవలసిందని శ్రీ దేశాయ్ కోరినట్టు.

భారత్ సమస్యలను ఐరోపా రాజ్యాలు సానుభూతితో పరిశీలించినప్పటికీ బ్రిటన్ ఐరోపా సమష్టి విపణిలో చేరిన మీదట భారత సమస్యల పరిష్కారానికి ఏదో ఒకమార్గం చూడాలనే ఆశాంతను విపణి రాజ్యాలు వ్యక్తం చేసినవని అనుకొంటున్నారు.

గోడకూలి తల్లీ కొడుకుల మరణం

కాన్పూరు, జూలై 13: నిర్మాణములో వున్న ఒకగోడ కూలి మీదపడి సంగుకుమ ఇవాళ ఉదయం ఇక్కడ ఇరువురి పడేళ్ళ ఆమె కుమారుడు చనిపోయారు. గాయపడి ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.

"భారత నాగరికత" అనే అంశంపై జరిగే గోష్ఠిలో పాల్గొనడానికి వచ్చిన అమెరికన్ ప్రొఫెసర్లు 10-వ తేదీన హైదరాబాదులో ముఖ్యమంత్రి నివాసభవనం గ్రీన్‌లాండ్స్ సందర్శించినప్పటి దృశ్యం.

నెల్లూరు భూమి తనఖా బ్యాంకు

నూతన పాలకవర్గం ఎన్నిక

నెల్లూరు, జూలై 15: నెల్లూరు జిల్లా భూమి తనఖాబ్యాంక్ ఎన్నికలు నేటి మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ వెంకటగిరి రాజాగారి కళాశాలలో శ్రీ వి. రమణారెడ్డి గారి అధ్యక్షతన బ్యాంక్ రిజిస్ట్రార్ మహమ్మద్ కాశిం (విజయవాడ సర్కిల్) సమక్షాన జరిగాయి.

బుల్లా రంగారెడ్డి, ఎస్. చంద్రశేఖర రెడ్డి, వి. సుబ్బరామ రెడ్డి, డి. వీర రాఘవ రెడ్డి, కె. సుబ్రహ్మణ్యాచారి, వి. రంగా రెడ్డి, ఎ. ఆదిశేషా రెడ్డి, వి. రామచంద్రారెడ్డి గారలు ఎన్నికైనారు. మొత్తం తొమ్మిదిమందికి, ఈ ఎనిమిదిమందే ఎన్నికైనారు.

బుల్లా రంగారెడ్డిగారు అధ్యక్షులుగనమదువ్వారు వీరరాఘవరెడ్డి ఉపాధ్యక్షులుగిను, కొత్తే టి. సుబ్రహ్మణ్యాచారి కోశాధికారిగా ఎన్నికైనారు.

ఇండోనేసియా హాలెండు చర్చలు

ప్రతిష్టంభన లేదట

వాషింగ్టన్, జూలై 15: పశ్చిమ న్యూగినీ వివాదంపై హాలెండు, ఇండోనేషియాలమధ్య లోగడ నిర్ణయించిన ప్రకారం సోమవారంనుంచి ప్రాథమిక చర్చలు తిరిగి ప్రారంభింకొనగలవని డచ్ అధికారవర్గ మొకటి గతరాత్రి వెల్లడించింది.

గురు, శుక్ర, శనివారాలలో జరిగిన చర్చలు లేదీ నిర్ణయం లేకుండా వాయిదాపడినట్లు వెలువడిన వార్తలు నిజంకావని డచ్ రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నారు.

ఆదివారంనాడు విశ్రాంతి తీసుకొనవలెనని హాలెండు రాయబారి శ్రీ వాన్ రోయిజెన్, మూస్కోలో ఇండోనేషియా రాయబారి శ్రీ ఆడిప్ మాలిక్ నిర్ణయించారని ఆయన వెల్లడించారు.

సహకారోద్యమం ఆంధ్రలో మేలు; తెలంగాణలో వృద్ధి కావాలి

సహకార కేంద్రబ్యాంకుల మహాసభలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 15:

"సహకారవుద్యమం ప్రజావుద్యమం. దాని విజయం ప్రజల ఉత్సాహం, కాహుతుపైన ఆధారపడివుంది" అని ఆర్థికమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం అన్నారు.

వచ్చేవారంలో కాకినాడలో ప్రతిపాదించనున్న సమగ్ర సహకారబిల్లు వర్షాకాల అవసరాలకు తగినట్లుగా వుండగలదని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

సహకార కేంద్ర యూనియన్ భవనాలలో ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంకుల మహాసభను ప్రారంభిస్తూ మంత్రి ఇంకా ఇలా చెప్పారు:

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతి తెలంగాణాలో సహకార పరపతిభాగా వృద్ధి అయింది. అయితే, ఇంకా ఈ వుద్యమం బహుళ ప్రచారములోకి రావలసివుంది. తెలంగాణాలో సెంట్రల్ బ్యాంకులు కిట్టక పరిస్థితి నుండి బయటపడి, రిజర్వుబ్యాంకునుండి వ్యక్తిగత పరపతి పరిమితులను ఎక్కువ చేసుకొనుటకు వీలుగా ప్రభుత్వము రు 8 లక్షల 94 వేలు గ్రాంటు ఇచ్చివుంది. తెలంగాణాలో సహకార వుద్యమమును సక్రమ మార్గములో పెట్టుటకు సహకార వుద్యమకార్యకులు కృషి చేయగలరని ఆశిస్తున్నాను.

ఆంధ్రలో సహకార బ్యాంకుల [illegible] డిపాజిట్ పరిస్థితి యథాతథముగానే వుంటున్నది. డిపాజిట్లను ఎక్కువ చేయుటకు సహకారవాదులు కృషిచేయాలి. వ్యవసాయదారులకు తిరుగుబాటులో అవసరాలకు కావలసిన పరపతి సమకూర్చడమే జాతీయ విధానము. బడ్జెట్‌లో అవకాశము నుండి అర్థవంతులవుంటే అపెక్స్ కేంద్ర బ్యాంకులకు వాటాధనము పెరుగుటకు ప్రభుత్వము సంకోచించదు. ప్రభుత్వమునుండి హామీలు లభింపజేయుటలో జరుగుతున్న జాప్యమును తొలగించుటకు కృషి చేస్తాము.

ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఆర్. దశరథరామారెడ్డి స్వాగతము చెపుతూ కేంద్ర బ్యాంకులు సొసైటీల అవసరాలను తీర్చలేకుండావున్నాయన్నారు. సహకార సంస్థల నిధులను ప్రభుత్వ సెక్యూరిటీలలో మదుపుపెట్టే విధానమును విరమించాలనీ, భూమి తనఖాబ్యాంకు తనిఖీకింగ్ నిధిని రాష్ట్రసహకారబ్యాంకులలో పెట్టుబడి పెట్టుటకు వీలుగా తన బ్యాంకు ట్రస్టు డీడ్‌ను మార్చాలనీ కోరారు.

హైదరాబాద్ సహకార అపెక్స్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ వి. నరసింహారెడ్డి తెలంగాణా ప్రాంతములో సహకారవుద్యమం ఇంకా అభివృద్ధి కావలసిన దశలో వుందనీ, అందువలన ప్రత్యేక శ్రద్ధ చూపించడము అవసరమనీ అన్నారు.

సహకారసంస్థల రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరం ప్రజల అవసరాలకు వ్యవసాయదారులకు ప్రయోజనకరముగా వుండేటట్లు అప్పులిచ్చే విధానమును సంస్కరించాలని తెలంగాణాకు సంబంధించిన సహకార వాదులకు విజ్ఞప్తి చేశారు. అప్పులపై వడ్డీరేటును 6½% పెంచి సకాలములో అప్పులు తీర్చేవారికి ముదరా ఇస్తే బాగుంటుందని సూచించారు.

శ్రీ రూథవరావు అశ్వారి వందనసమర్పణ చేశారు.

సరిహద్దు రక్షణ చర్యల్లో ప్రభుత్వానికి పి.ఎస్.పి. మద్దతు

జాతీయకార్యవర్గ తీర్మానం: చైనా ఆంతర్యం విషయమై భ్రమ తగదని విజ్ఞప్తి

బొంబాయి, జూలై 14: భారత ప్రాంతాల ఆక్రమణకు, సరిహద్దులవద్ద కల భారత కేంద్రాలను చుట్టుముట్టటానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను నిరోధించటానికి భారతప్రభుత్వం తీసుకొనే సమస్త చర్యలనూ సమర్థించగలనని నేడిక్కడ సమావేశమైన ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గం ప్రకటించింది.

"చైనా దురాక్రమణ విస్తృతి పరిగట్టటానికి కాకుండా దురాక్రమణను ఖాళీ చేయించటానికి [illegible] చర్యలూ తీసుకుంటున్నట్లు భారతప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చింది. ఆంతేకాక పరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునే కైఖరి చైనీయులలో ద్యోతకమౌతోందని ప్రధాని నెహ్రూ సూచించారు. కాని చైనీయులు భారతి వ్యతిరేక ప్రచారాన్ని ఉధృతంచేశారు. కొత్త చౌకీలను స్థాపించారు. గాల్వన్ లోయలో మనబలాలను చుట్టుముట్టారు. భారతప్రభుత్వం చైనీయుల ఆంతర్యం విషయంలో తలపుగల భ్రమను తొలగించుకోవాలి' అని కార్యవర్గం తన తీర్మానంలో విశదం చేసింది.

భారతి దళాలను కదిలించటానికి చైనీయులు ప్రయత్నిస్తే తిప్పి కొట్టవలసిందని ప్రభుత్వంఇచ్చిన ఆజ్ఞలను కార్యవర్గం బలపరిచింది. చైనా దురాక్రమణ సమస్యలోని చిక్కులను గురించి ప్రభుత్వం ప్రజలకు వివరించాలని కార్యవర్గం అర్థించింది. భారతిదళాల పనులను కార్యవర్గం ప్రస్తుతించింది.

గోవాలో ప్రజా సోషలిస్టు పార్టీ కొన్ని సంవత్సరాలుగా గోవా జాతీయ కాంగ్రెస్‌తో కలసి పనిచేస్తున్నదనీ, అలానే ఇక పై పని చేయగోరుతున్నారనీ వివరిస్తూ కార్యవర్గం తీర్మానించింది. ఏమైనా ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించాలని అభిప్రాయ పడి అందుకుగాను ఒక ఉపసంఘాన్ని కార్యవర్గం నియమించింది. గోవాలో పార్టీ నిర్మాణాన్ని గురించి ఈ ఉపసంఘం పరిశీలించి వచ్చే సమావేశంలో నివేదిక సమర్పిస్తుంది.

పార్టీ కార్యవర్గ సమావేశం, ప్రతినిధులసంఘ సమావేశాలు వచ్చే వారి బొంబాయిలో ఆగిబరులో జరుగుతాయి.

సోషలిస్టు సమైక్యత విషయంలో సోషలిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీల కార్యవర్గుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలించి కార్యవర్గం సోషలిస్టు పార్టీ వ్యతిరేక వైఖరి ప్రదర్శించకుండుట విచారం వెల్లడించింది.

వలసపాలనమండి విముక్తి చెందిన ఆఫ్రీకియనులను అభినందిస్తూ కార్యవర్గం తీర్మానించింది.

ఉత్తర రొడీషియా, ఆఫ్రికన్ స్వాతంత్ర్య ఉద్యమాల విషయంలో చేసిన తీర్మానం ఉత్తర రొడీషియాలో శ్రీ కెన్నెత్ కౌండా నిర్వహిస్తున్న స్వాతంత్ర్యోద్యమం అహింసాత్మకమైనందున ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందని అభిప్రాయపడింది. శ్రీ కౌండా నిర్వహించాలనుకుంటున్న సత్యాగ్రహంలో పాల్గొనటానికి ప్రపంచశాంతి సేనను ఆయత్తం చేస్తున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను కార్యవర్గం అభినందించింది.

కేరళ మిశ్రమ మంత్రివర్గ వ్యవహారాలను కొంతమేరకు పరిశీలించి లేఖ రాయాలని వేయటం జరిగింది. ఈ సమావేశానికి కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టాం తాను పిళ్లై హాజరు కాకపోవటం లేదు. అయితే ప్రత్యేకాహ్వానంపై కేరళ ప్రభుత్వ న్యాయశాఖమంత్రి శ్రీ చంద్రశేఖరన్ హాజరైనారు.

కార్యవర్గ సమావేశానికి శ్రీ అశోక మెహతా అధ్యక్షత వహించారు.

హిందీలో ఉన్నత విద్యాభ్యాసం

న్యూఢిల్లీ, జూలై 18: హిందీలో వున్నత విద్యాభ్యాసం చేయటానికి హిందీ మాట్లాడని రాష్ట్రాల నుండి వచ్చే అభ్యర్థులకు 1962-63లో కేంద్ర ప్రభుత్వం 128 స్కాలర్‌షిప్పులు యివ్వనున్నది.

రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు దరఖాస్తులను ఆహ్వానించి కేంద్రానికి తమ పేరు జాబితాలను సెప్టెంబర్ 1, 1962 నాటికల్లా అందచేయాలని ప్రభుత్వం కోరింది.

హిందీని ప్రచారంచేస్తున్న స్వచ్ఛంధ సంస్థలనుండి దరఖాస్తులను కూడా త్వరలో కోరనున్నట్టు ప్రకటన వెల్లడి చేసింది.

కాన్‌స్టేబిల్ ప్రవర్తన: నెహ్రూ ఆగ్రహం

తుంకూరు, జూలై 15: మహాసభలో జాతీయ గీతం ఆలపిస్తూండగా, ఒకవైపు జనం తాపీగా కూర్చుని ఉండటం చూసి ప్రధాన మంత్రి నెహ్రూకు చాలాకోపం వచ్చింది.

ప్రధానమంత్రి ప్రసంగం పూర్తిఅయిన తరువాత జాతీయ గీతం ఆలపిస్తూండగా, సభ నుండరిభాగంలో జరుగుతున్న ఒక పరిస్థితి ప్రయత్నించగా ఆక్కడ డ్యూటీలో ఉన్న పోలీసు కానిస్టేబిల్ ఆజానాన్ని హెచ్చరించారు. ఆ కానిస్టేబిల్ ప్రవర్తన చూడగా నెహ్రూకు ఆగ్రహం వచ్చింది. ముఖ్యమంత్రి నిజలింగప్ప ఆ పోలీసును హెచ్చరించి తర్వాత, సభికుల్ని మన్నించింది.

భారత్‌లోని ఫ్రెంచి ప్రాంతాల అప్పగింత

పారిస్, జూలై 14: భారత్‌లోని ఫ్రెంచిప్రాంతాలను భారత్‌కు బదిలీ చేస్తూ 1956 లో జరిగిన ఫ్రాన్సు భారత ఒప్పందాన్ని ఫ్రెంచి సెనెట్ త్వరలో ధృవీకరించగలదని తెలుస్తున్నది. ఈ ఒప్పందాన్ని ప్రతినిధులసభ ఇటీవలనే ఆమోదించింది. [సెనెట్ అంతకుముందు గానే ఆమోదించిందని రాయిటర్ వార్తాసంస్థ ఇంతకుముందు పొరపాటున ప్రచురించింది]

రూర్కెలా ఎరువుల ఫ్యాక్టరీ

రూర్కెలా, జూలై 18: రూర్కెలా ఎరువుల ఫ్యాక్టరీలోని చాలా విభాగాలు పూర్తియ్యాయి. ఖరీఫ్ ఆగస్టునుండీ యిది అనుకున్న జానికంటే ఆరుమాసాలు ముందుగా నైట్రిక్ ఆసిడ్‌ను ఉత్పత్తి చేయ వారంభించగలదు. ఈ కేంద్రం రోజుకు 2000 టన్నుల ఎరువులను (కాల్షియం అమ్మోనియం నైట్రేటును) తయారు చేయగలదు. తొలిదశగా యింత భారీ ఉత్పత్తి కేంద్రాన్ని భారత్ యింజనీర్లు పూనుకుని చేయగలిగారు.

బడుగు దేశాలపై సంపన్న దేశాలపోటీ శోచనీయం

తటస్థరాజ్యాల అంతర్జాతీయ ఆర్థిక మహాసభలో భారత మంత్రి షా వాదం

కైరో, జూలై 14:

కొన్ని మార్కెట్లలో బడుగుదేశాలపై అభివృద్ధి చెందిన దేశాలు పోటీ శోచనీయం కాగలదని భారత విదేశీవాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ అన్నారు.

అలీన రాజ్యాల అంతర్జాతీయ ఆర్థిక మహాసభలో ప్రసంగిస్తూ పారిశ్రామిక దేశాలు బడుగుదేశాలనుండి దిగుమతి చేసుకునే వస్తువులపై నిర్బంధాలు తొలగించాలని కోరారు. సమష్టి విపణి వంటి ఆర్థిక కూటములు స్వేచ్ఛా వాణిజ్యాభివృద్ధి ఆవశ్యకతను గుర్తించాలనీ, ఇది జరిగినప్పుడే ప్రపంచ వ్యాపారంగా ప్రాంతీయ ఆర్థిక సంబంధాలను స్థాపించే పథకం నిర్మాణాత్మకం కాగలదనీ వాణిజ్యాభివృద్ధి సమానత్వం విచక్షణా రాహిత్యం పైన ఆధారపడి ఉండాలనీ ఆయన అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలు బడుగు దేశాలకు ఎక్కువ ఆర్థిక సహాయాన్ని ఉదారమైన షరతులపై అందచేయాలని అర్థిస్తూ [illegible] లన్నారు.

ఐక్యరాజ్య సమితి కార్యక్రమాన్ని [illegible] దేశాల అభివృద్ధికి [illegible] ఆయన అన్నారు.

యావత్తు ప్రపంచ సమస్యలనీ ఈ సమస్యల పరిశీలనకు సమితి ఆధ్యర్యాన అభివృద్ధి చెందిన దేశాలు అప్పుడప్పుడు సమావేశమై చర్చించి పరిష్కారానికి సహాయం చేయాలనీ ఆయన సూచించారు.

ఆర్థికాభివృద్ధి రంగంలో సమితి కార్యక్రమాలకు ప్రాధాన్యతనుగుర్తించి మహాసభ తీర్మానించాలని శ్రీ షా అన్నారు.

బడుగుదేశాలు వ్యవసాయోత్పత్తులను పెంచవలసిన అవసరతను వివరిస్తూ శ్రీ షా బడుగుదేశాల ముఖ్యపరిశ్రమ వ్యవసాయమేనని, వ్యవసాయంబాగా అభివృద్ధిచెందితేనే కాని భారీ పరిశ్రమల స్థాపన సాధ్యంకాదని భారత్ స్థానం [illegible] అయిన అన్నారు.

బడుగుదేశాలలో విద్యుత్తు, ఇంధన రోడ్డురవాణా నీటిమార్గాల అభివృద్ధి, ఖనిజసంపద వినియోగం ముఖ్యమనీ, ఈ రంగాలన్నిటిలోనూ పరిమిత ఆర్థికాభివృద్ధి సహాయాన్ని అందచేయవలసినదని [illegible] అన్నారు.

వరదలవల్ల ఆస్సాంకు విపరీత నష్టం

శాశ్వత పరిష్కారి మార్గం చూపమని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి విజ్ఞప్తి

గౌహతి, జూలై 14: ఈమధ్య చాలాకాలంగా బ్రహ్మపుత్రానదీ, దాని ఉపనదులు పొంగి వరదలు సంభవించిన కారణంగా అస్సాం విపరీతంగా దెబ్బతిన్నది. నష్టం ఎంతో తేలియలేదు గాని, వార్తలవల్ల, పర్యటనలవల్ల అధికారుల అనధికారుల బృందాలవల్ల యిది చాలా విపరీతంగానే వుంటుందని తెలుస్తున్నది.

లఖిమ్‌పూర్, కామరూప్ జిల్లాలు వరదలకు బాగా గురి అయ్యాయి. ఈ వరదలు క్రమేపీ బ్రహ్మపుత్రా నదీలోయ అంతటిని దెబ్బతీశాయి. ఈ వరద దెబ్బవల్ల పొసుకు పనికివచ్చే భూమి అందుకు పనికి రాకుండా పోతున్నదనీ ఒక్కదరాంగ్ జిల్లాలోనే యిలా దెబ్బతిన్న భూమి వేలకొలది ఎకరాలున్నది. కొన్నిచోట్ల యీ వరదల కడ్డంగా కట్టివేసట్లవల్ల వరదనీరు ఆగకపోగా ఆగక తీసిపోకుండా ఆగిపోకుండా నిలిచి ప్రమాదానికి నష్టానికి దారితీసిందని యీ ప్రాంతాలను పర్యటించిన అస్సాం ప్లానింగ్ పరిశ్రమల మంత్రి శ్రీ త్రిపాఠీ చెప్పారు. "వరదీ గర్భం లోతును ఎక్కువ అప్పుడప్పుడు "తిప్పేడ"లలో చేయాలని ఆయన చెప్పారట.

ఈ వరదల శాశ్వత నివారణకై ఒక పరిష్కారం చూపమని కాంగ్రెస్ అధిష్ఠానవర్గాన్ని కోరుతానని అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జగన్నాథ రావుదుంధికి అన్నారు.

దిబ్రూగఢ్ వార్తలిలా తెలుపుతున్నాయి. జోమిర్గ్, లాగువాజిల్లాలో చాలాగ్రామాలకు చెందిన 6 వ. మైళ్ల మేర పొసుకు పనికిరాకుండాపోయింది.

నాగ్ ఖేలియా దిబ్రూగఢ్ రోడ్డుకు గండిపడిపోయింది. 4½ ఎకరాల టీ తోటకూడా యీ వరదలకు దెబ్బతిన్నది.

మోనాసఘాట్, నాగఖేలియాలలో సుమారు కిలక్షల చ. అ. లు యీ వరదలకు గత 5 దినాలుగా గురిఅయ్యాయి.

బ్రిటిష్ నౌకనుంచి మాయమైనవ్యక్తి

నెడుంగాడీ కాదని వెల్లడి

బొంబాయి, జూలై 18: పోర్టు పయ్యాదీలో లంగరువేసిన 'కారెడ్ నియా' అనే బ్రిటిష్ నౌకనుంచి మాయమైన ప్రయాణీకుడు తిరువాల్‌లో ఇంజనీరుగా వుంటున్న భారతీయుడు శ్రీ కె. వి. నెడుంగాడీ కాదని కేరళ వెల్లడించారు.

రీజనల్ మెడికల్ కాలేజి, వరంగల్

చిట్ టెండరు నోటీసు

దిగువ తెలుపబడిన పనులకు సీలువేయబడిన టెండర్లు ప్రిన్సిపాల్, రీజనల్ మెడికల్ కాలేజి, వరంగల్ వారి ఆఫీసువద్ద తేదీ 20-7-62 పా॥ 4 గంటల వరకు తీసికొనబడి వాటిని అదేరోజు తెరువబడును.

నెం.	పనిపేరు	కాంట్రాక్టు విధము	కాంట్రాక్టు సొమ్ము	టెండరు సొమ్ము	2½% పూర్తి ఫారం ఎర్నెస్టు చేయవలసిన సొమ్ము	కాలం
1.	అదనపు 8 మెడ్లకు బయటి విద్యుత్ వసతులు (2వ దశ)	కె-2	రు. 35,500	రు. 8-16	రు. 890	ఒక నెల
2.	అదనపు 8 మెడ్లకు లోపలి విద్యుత్ వసతులు	కె-2	25,000	6-12	625	"

ప్రిన్సిపాల్,
మెడికల్ కాలేజి, వరంగల్.

అందము, ఆకర్షణ, సుఖము, పొదుపునకు

JAWA Buy the IDEAL JAWA

ఐడియల్ జావా కొనండి
మైనర్ 555 డీలక్సుకు నేడు
మైలుకు 3 న.పైసాలంటే తక్కువ ఖరీదుగలదు



ఆస్ట్రేలేషియా, మోటారోలీవారి సాంకేతిక సహాయముతో ఇండియాలో క్రమాభివృద్ధిలో తయారుచేయువారు
ఐడియల్ జావా (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్ మైసూరు
డీలర్లు & డిస్ట్రిబ్యూటర్లు

బెంగుళూరు: హోటల్ సేల్స్ & సర్వీసు, 17, సెయింట్ మార్క్స్ రోడ్, బెంగుళూరు. గుల్బర్గా: స్టార్ ఆటోమొబయిల్స్, గుల్బర్గా. హైదరాబాదు: రాజా కార్పొరేషన్, గ్రిల్స్ గేట్స్, సెక్రటేరియట్ రోడ్, హైదరాబాదు-22. మద్రాసు: ది రిలయన్స్ మోటార్ కో ప్రైవేట్ లి॥ 160. మౌంట్‌రోడ్, మద్రాసు-2. కారైకాల్: ఎం పి హసన్ కుద్దూస్ మరికార్. పి. బి. నెం. 27, 70, తిరువల్లార్ రోడ్, కారైకాల్. మధురై: సెంబగం మోటార్స్ ప్రైవేట్ లి॥ తిరుప్పరంకుండ్రం రోడ్, వలంగనాదం, మధురై-3. మైసూరు: ఎస్. సి. ఎ. డి. ఎస్. ఆటోసేల్స్ & సర్వీస్, కర్జన్‌పార్క్‌రోడ్, మైసూరు-2. నెల్లూరు: మురళి ఆటో ఏజన్సీస్, నెం. 419, పార్టు 24, దర్గామట్టం, నెల్లూరు. సేలం: ప్రసాద్ ఆటోమొబైల్స్ డాక్టర్ సుబ్బరాయన్ రోడ్, సేలం-1. తిరుచిరాపల్లి: సెంబగం మోటార్స్, ఎ ఆర్ ఏ ఎస్. సి. ఎ. సి. ఎ. & కో, 3/4, మెక్డొనాల్డ్ రోడ్డు, తిరుచిరాపల్లి. తిరునల్వేలి: ఐడియల్ ఏజన్సీస్, బావిఇంజనీరింగ్ వర్క్స్ బిల్డింగ్, తిరునల్వేలి. విజయవాడ: కిర్‌పాల్ మోటార్స్, గవర్నర్ పేట, ప్రకాశంరోడ్, విజయవాడ-2.

డ్రేటన్ ఆర్మ్‌స్ట్రాంగ్

యేమాత్రము రాపిడిలేని అద్భుతమైన లీవర్ పద్ధతితో నున్న

శ్రమనీయని స్టీమ్ ట్రాప్స్

ఇండియాలో తయారుచేయువారు
డ్రేటన్ గ్రీవ్స్ ప్రైవేట్ లి॥
అయిదు సైజుల్లో
పోత ఇనుములో -½"-1½"

* నర్వీసింగుకు పెట్టుబడిలేదు
* క్రొత్తవివేయ నవసరంలేదు
* పనితనంలో లోపంవుండదు

గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్

బొంబాయి, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీ, బెంగుళూరు, అహమదాబాద్, కోయంబత్తూరు, కాన్పూరు, రాంచి, అసన్‌సోల్, గౌహతి

మద్రాసు ఆఫీసు:
గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్, 19, పెరంబూర్ హైరోడ్, మద్రాసు.

కుల ప్రాతినిధ్యానికి ప్రాకులాట జాతీయత మైక్యతకు దెబ్బ

సాంఘిక సంక్షేమ శాఖ పద్దుపై పలువురు సభ్యుల విమర్శలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 18:

సాంఘిక సంక్షేమశాఖ పద్దుపై చర్చ కొనసాగిస్తూ నేడు శాసన సభ్యులు పలు సూచనలు చేశారు. కులప్రాతినిధ్యంకోసరం ప్రాకులాట పోనిదే జాతీయసమైక్యత సాధ్యంకావని శ్రీ కె. రాజమల్లుఅన్నారు.

శ్రీ వి. రామారావు (కాంగ్రెసు) తమ ప్రసంగంలో యింకా యిలా చెప్పారు హరిజనులకన్నా కొన్ని కులాలకు చదువుల్లో ఉద్యోగాల్లో దొక్కుక అవకాశాలు అభ్యుదయము కనిపిస్తోంది. బహుశావారికి విడిగా ఓటుహక్కు విస్తృతంగావుండి వుండొచ్చును. వక్త ప్రతిపాదికలు ప్రారంభం విశాఖ ఎందరు చదువుకున్నారు. ఎందరికి ఉద్యోగాలు దొరికినవి, లెఖ్ఖలు తయారుచేయించాలి. హరిజన హరిజన శబ్ద ముబదులు బీదఅనే శబ్దము పెట్టాలని బ్రహ్మాండమైన సూచన విశాల హృదయముతో ముఖ్యమంత్రి సూచించారు. దానికి ఓ ఉపమంత్రి యిటు కంటిమీటే అనేసరికి యితెడు హరిజనులకు వ్యతిరేకఅని ఎన్నికల్లో ఎంతో కష్టమైపోయింది. హరిజనులనే పేరు తీసేసే బదులు అందరూ హరిజనులనే పేరుపెట్టుకుంటే పొగుంటుంది. వర్ణయులమైన సంఘముతో స్వామ్యవాదము నేది వుండదని ప్రధాని అన్నారు."

శ్రీ జి. సి. కొండయ్య: (కాంగ్రెసు) ముఖ్యమంత్రి నిన్న పద్దుదేశముతో చేసిన సూచనను అభ్యుదయ నిరోధక శక్తులు విపరీతార్థం కల్పించే ప్రమాదముంది.

ఇంతకాలముగా ప్రత్యేక స్థాయి వుద్దేశములను ప్రోత్సాహించిన మనము అమాంతము ఒక్కసారి ప్రత్యేక సౌకర్యాలను యిప్పుడు ఒక్కసారి ఎత్తేసే యిబ్బందులు రాగలవు. ఇది జాతి సమైక్యతకు తోడుపడకపోగా విచ్ఛిన్నకారకులకు బలాన్ను యిచ్చినట్లు అవుతుంది. మానవజాతి ఒక జేనెడు క్రైస్తు చెప్పాడు. ఈ చెంపకొడితే ఆ చెంప చూపెట్టమన్నాడు. కాని కిలుపు పేరారు. గనుక ఈ విషయములలో జాగరూకత కలిగి ప్రవర్తించాలని కోరుచున్నాను. హరిజనులకు ఇళ్లు నిమిత్తము యిచ్చే డబ్బుతో కంట్రాక్టర్లు నిష్ప్రయోజనమైనయిళ్లుకడుతున్నారు. హరిజనులకిచ్చే విరాళాలు కొందరికి చేతుల్లో పడిపోతున్నవి.

శ్రీ కె. రాజమల్లు (కాం) మనరాష్ట్రములో రెడ్డి విద్యావసతి గృహాలు కమ్మవిద్యావసతి గృహాలు, యితరులు కలిసివుండే అవకాశాలు లేవు ప్రభుత్వములో ఏకులంవారు వున్నారో ఆ కులం [illegible] భావము ప్రజలలో వుంది. ఈ వసతిగృహాలలోవున్న వైద్యులను యింజనీరీలను మనమకులతత్వ దృష్టిగలవారిని చేస్తున్నాము. అందువల్ల హరిజనులుహరిజనులపేత్తనంకోసరం రెడ్లు రెడ్లపేత్తనంకోసమూ, వెలమలు వెలమల పేత్తనంకోసము, యత్నిస్తున్నారు. కులాలకైలం జాతీయైక్యత సాధ్యంకాదు. బీద తనము ప్రాతిపదికగా సాహాయం చేయడం మంచిది.

నూటికి 80 మంది బీదవారే. మాలా మాదిగా రెడ్డి వెలమ అని అనుకుంటూనే వున్నాం. ఒకకామె కమలారెడ్డి అని పేరు పెట్టుకుంటుంది. మనది అగ్రవర్ణము గనుక మనవాళ్లు మనదగ్గరకు వస్తారని మల్లయ్య ఎల్లయ్యలు, మల్లారెడ్డి అంటూ పేరును మార్చుకుంటున్నారు. అన్న లచ్చగౌడ అవుతున్నాడు రెడ్డి పదం చివర. తీసివేస్తే ఈ మంత్రివర్గంలో ఏ పదిమంది రెడ్లు వున్నా ఎవరికీ అసహ్యం కలుగదు. లేకపోతే రెడ్లు రెడ్లు వున్నారని బాధ వస్తుంది.

"కొండ జాతులు నూటికి మూడు పాళ్ళు ఖర్చు చేయాలనిఉంది. చెప్పేవి పెద్దమాటలు గాని ఆచరణలో కనిపించవు.

ఒట్టి పొరంబోకును హరిజనుడికి యిచ్చి దున్నుకోమంటే ఏం దున్నుకుంటాడు? కొండ జాతులకు కట్టి యిచ్చిన ఇళ్లు నిష్ప్రయోజనం కాగా వాళ్లు అవి అమ్ముకుని అడవుల్లోకి పోయారు.

ప్రభుత్వం ఇస్తున్న పుత్తర్వులా అమలుకావడము లేదు. అడవి జాతులు అడవుల్లో గడ్డిని పశువులకు మేపుకో వచ్చునన్నారు గాని డబ్బు యిచ్చంటే గడ్డిని ఉద్యోగులు ముట్టుకోనివ్వరు.

మంతెన మహాదేవపూర్ తాలూకా ప్రాంతాల్లో కొండ జాతులకు పాతికళ్ళ క్రితం యిచ్చిన భూమిని పట్టాలకి అమ్మేసుకున్నారు. ఈ సమస్యన ఏదో విచారణ చేయించారట.

వెనుకటి యింటికోసం తెచ్చుకోవచ్చు, నంటే పటేల్ పట్వారీలు రుసుం వసూలు చేస్తూనే వున్నారు."

శ్రీ భండారు నాగభూషణ రావు (స్వ) ఈ పద్దుపై యిన్నిశ్రద్ధలు చేసే బదులు అంటరాకూ విద్య ఆధారముగనుక ఆ జాతులవారికి 40 వేల మందికి విద్య గరపవచ్చును. జనగమ్మ భువనగిరి సాంఘిక సంక్షేమముక్రింద కట్టినయిళ్లు వాటి దుస్థితి చూస్తే యీ అభ్యుదయము కాబోలు ననిపించింది.

అదిమ జాతులు కొందరు చాలా కాలముగా వరంగల్లులో నివసిస్తూవుంటే వాళ్లను ఏదో నామకా పరిహారము నిచ్చి ఖాళీ చెయ్యమన్నారు. వరంగల్ పురపాలక పద్దులో వారికి స్థలం లభించేలా చూడమని ముఖ్య మంత్రిని కోరుతున్నాను.

ఇక వాళ్ళ పిల్లలకు పుస్తకాలకు డబ్బుయిస్తే తిల్లిదండ్రులు తాగుతున్నారు గనుక పుస్తకాలూపంలో యీ సౌకర్యాలు యివ్వాలి. కొండ జాతుల వారు వారి దినుసులు అమ్ముకునేందుకు ఒక మార్కెట్ ఏర్పాటు చేయాలి. క్రిస్టవ ఫాదరీలు హరిజనులను మతాంతరులను చేసి వారి చేత పని చేయిస్తున్నారు. ఇలాంటివి పది సంస్థలైనా మా ప్రాంతములో వున్నాయి. ఈ పరిస్థితి మంచిదికాదు.

శ్రీ గాలేటి వెంకటేశ్వరులు (కాంగ్రెసు) ఆంధ్రాడీలకు ఎగుకలకు మొదలగు వారికి ప్రత్యేకవుద్యోగిని [illegible]

(శ్రీ కందుల బుచ్చయ్య(కా): బూరుగుకి పాడు శాఖాకాలో కొన్నిగ్రామాల్లో కొన్ని ఇల్లు కట్టియిచ్చారు. అవి ఏళ్ళ తరబడి పూర్తిగాకుండా అలాగే వుండిపోయాయి.

వ్యవసాయక పరికరాల కనియిచ్చే వసతులు పదిపూళ్ళల్లో ఒక్కవూరికి ముడుతుంది. వాళ్ళకు యిస్తున్న సౌకర్యాలన్ని ఆఫీసర్ల మూలకంగా వాళ్లకి అందకపోవడమ్ము అయిపోతున్నాయని తివ్రంచిన బావులు సైతం సీళ్ళుతేలినవి కూలిపోయినవి అవడంతో చనీయమని సభ్యుడు ఉదాహరణలతో పేర్కొన్నారు.

శ్రీగంటి కామయ్య (కాం): సాగు చేసే పోరంబోకులకుపట్టాలియ్యాలి. ఎస్. ఎస్. ఎల్ సి తిప్పినవారికి చిన్న ఉద్యోగాలు యివ్వాలి అన్నారు.

(శ్రీ కాంతయ్య (కాం): ఈసారి తెలంగాణాకి 16 లక్షలు కేటాయించాలన్నారు. శ్రీ మహేంద్రనాథ్ వసతి గృహాలకు వచ్చేవిరాళాలు పకాలంలో లావాలి అన్నారు.

రాష్ట్ర వార్తలు

పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థుల హాస్టల్

మంత్రి శ్రీ డి. ఎస్. రాజుచే శంకుస్థాపన

విశాఖపట్నం, జూలై 6: ఆంధ్రా మెడికల్ కాలేజి ఆవరణలో హౌస్ సర్జన్లు పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు నిర్మించే హాస్టల్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఎస్. రాజు గత సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వైద్యశాఖ డైరెక్టరు మేజర్ కె. ఎస్. రావు అధ్యక్షత వహించారు. మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా. పి. నరసింహారావు కాలేజి నివేదికను చదివారు. డా. వి. ఎస్. రఘునాథన్ కింగ్‌జార్జి హాస్పిటల్ నివేదికను సమర్పించారు.

ఈ హాస్టల్ నిర్మాణానికి రు. 7.6 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు.

మంత్రి శ్రీ డి. ఎస్. రాజు మాట్లాడుతూ, గత పద్నాలుగువేండ్లుగా వైద్యసదుపాయాలు వైద్య విద్యా సదుపాయాలు శీఘ్రంగా విర్వాటు చేయబడుతున్నప్పటికీ ప్రజలలో అనారోగ్యం పెరుగుతున్నదని, ఇందుకు కారణము: సరిఅయిన ఆహారం కొరవడటం, పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వాన్నంగా ఉండటము, జనాభా విపరీతంగా పెరగటము కారణమన్నారు. ప్రతి వైద్య విద్యార్థి తమ ఇతరుల ప్రయోజనం కోసం వ్రతకాలనే పూనాలి ఉండాలని మంత్రి హితవు చెప్పారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష దరఖాస్తు ఫారాలు

వాత్తేరు, జూలై 11: ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ యిలా వ్రాస్తున్నారు: "ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు కూర్చొనేవారు దరఖాస్తు ఫారాలను జాయింట్ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి వ్రాసి తెప్పించుకొని తమ పేర్లను పరీక్షకు నమోదు చేయించుకొనుటకు పై అడ్రసుకే సంపాదించి [illegible] పంపవలెను. ఈ సమస్యకు ఎవరికీ ఇబ్బంది కలుగకూడదు."

ఆంజనేయ మిల్లు కార్మికుల యూనియన్

అధ్యక్షుడుగా శ్రీ బి. నాగభూషణరావు ఎన్నిక

వరంగల్, జూలై 7: స్థానిక ఆంజనేయ మిల్లు కార్మికుల యూనియన్ అధ్యక్షుడుగా శ్రీ భండారు నాగభూషణరావు (ఎం. ఎల్. ఎ) ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈయనతో పోటీపడిన అభ్యర్థులు జనాబ్ అన్జల్, శ్రీ అవుల చంద్రమౌళిగార్లు ఆఖరు క్షణంలో పోటీనుండి విరమించుకున్నారు. యూనియన్ సభ్యులు 1363 మందిలో 933 మంది వోటింగ్‌లో పాల్గొన్నారు. శ్రీ బి. నాగభూషణరావుకు 870, జనాబ్ అన్జల్‌కు 14, శ్రీ అవుల చంద్రమౌళి సంతులకు 24 వోట్లు వచ్చాయి.

గడచిన రెండుమాసాలుగా ప్రజలకు తలవాపిగా వుండిన ఈ యూనియన్ అధ్యక్షుని ఎన్నిక సమస్య పరిష్కారమైనందుకు అభిజ్ఞులు సంతోషిస్తున్నారు. యూనియన్ అధికారులు అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ తేదీని రెండుమార్లు ప్రకటించడం, మళ్లీ వాయిదావేయడం, అందుకు కార్మికులు నిరసనలెల్లడం, ప్రదర్శనలు బహిరంగ సభలు జరుపడం జరిగింది.

బందరులో కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రం

బందరు, జూలై 5: స్థానిక కళావంతుల సంఘం అధ్వర్యంలో పాతరామన్నపేటలో ఏర్పాటు చేయబడిన కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రానికి కలెక్టరు సలీమణి శ్రీమతి షిండ్ పరీం గత సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ నాయుడు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కలెక్టరు శ్రీ కరీం మాట్లాడుతూ, ఈ శిక్షణకేంద్రంకు పిలువన్నంతవరకు సహాయపడగలనని, గ్రాంటుకూడా ఇప్పించగలనని హామీ ఇచ్చారు. ఎన్నో ప్రజోపయోగకరములైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్థానికస్త్రీ, [illegible] పిడి ఫ్యాక్టరీ నెలకొల్ప స్త్రీలకు పని కల్పించవచ్చని సలహా ఇచ్చారు.

సంఘ కార్యదర్శి శ్రీ పి. పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేశారు.

ఆంధ్రా బ్యాంకు అధ్యక్షునికి సన్మానం

విజయనగరం, జూలై 4: ఆంధ్రా బ్యాంకు డైరెక్టర్ల బోర్డు నూతన అధ్యక్షుడుగా ఇటీవల ఎన్నుకోబడిన శ్రీ కె. ఎస్. రాతీని అభినందించుటకుగాను నిన్న సాయంత్రం మెసానిక్‌లాడ్జిలో ఒక సమావేశం ఏర్పాటుచేయబడింది. సమావేశానికి శ్రీ వెదురుమూడి వెంకట్రావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. కె. జగన్నాథరావు సన్మానపత్రం చదివి శ్రీ దాలేకి సమర్పించారు. తరువాత శ్రీయుతులు వెదురుమూడి వెంకట్రావు, ఒబ్బిలిసెట్టి సత్యనారాయణ, డి. వెంకటేశ్వరరావు, పి. శీతారామస్వామి మొదలగు వారు శ్రీ దాలేని అభినందిస్తూ ప్రసంగించారు. తరువాత శ్రీ దాలే సన్మానానికి కృతజ్ఞత తెలియచేస్తూ, నేడు దేశంలో బ్యాంకింగు విధానంలోని లోటుపాట్లు ప్రస్తావిస్తూ ప్రసంగించారు. శ్రీ ఎస్. వి. కృష్ణారావు వందన సమర్పణ గావించారు. సభానంతరం విందుజరిగింది.

సూజవీడు మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్లు

హనుమాన్ జంక్షన్, జూలై 4: ఈ సొసైటీ పాలక వర్గ డైరెక్టర్లుగా క్రింది వారు ఎన్నిక అయినట్లుగా సంఘాధ్యక్షులు శ్రీ మాదల వెంకటేశ్వరరావు తెలియజేస్తున్నారు.

శ్రీయుతులు. వి. సాంబమూర్తి, యస్. సీతారామయ్య, ఎ. కాంతారాయుడు, యం. వెంకటేశ్వరరావు, లింగంవీరభద్రుడు, జి. భద్రాచల సీతారామస్వామి, యం. దశరథరామయ్య, జి. సత్యనారాయణరెడ్డి, నర్సుతనేని వెంకటసుబ్బయ్య, యం. వెంకటప్పయ్య, మద్దుల పర్వతంతులు.

'శ్రీరామాంజనేయ యుద్ధం' గ్రంథావిష్కరణ

ఏలేశ్వరం, జూలై 7: శ్రీ గూనాపు పెంటారావు రచించిన 'శ్రీరామాంజనేయ యుద్ధం' గ్రంథాన్ని ఇటీవల స్థానిక శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో శ్రీ వాగు వీరాజు అధ్యక్షతన శ్రీ వాగు సోమరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో శ్రీ సాయి నాట్యమండలి తరపున శ్రీ గంగాధరభట్ల సత్యనారాయణమూర్తి కవికి పట్టు శాలువను బహూకరించి సన్మానం చేశారు. శ్రీయుతులు ఉప్పు కామరాజు, మూవి నారాయణస్వామి, చండక అప్పారావు, ఆలమంద మూకరాజుగార్లు కవిగారిని అభినందిస్తూ ప్రసంగించారు. శ్రీ పాన్నూరు అనంతాచార్యులు వందన సమర్పణ చేశారు.

నిర్లక్ష్యంగా లారీ నడిపి సందుకు 6 నెలలు కఠినశిక్ష

ఒంగోలు, జూలై 10: నిర్లక్ష్యంగాను, వేగంగాను లారీ నడిపినందుకు పి. బుచ్చిరాజు అనే డ్రైవరుకు ఒంగోలు అదనపు మున్సబు [illegible] 6 నెలలు కఠినశిక్ష విధించారు. [illegible] వేదరమెట్ల, అద్దంకి వేగంగాను, నిర్లక్ష్యంగాను, [illegible] తంగా స్టీరింగుమీద [illegible] పోలీసులు లారీ డ్రైవరు [illegible] (స్వ వి)

ఉచిత విద్యార్థి వేతనాలకు మార్కుల నిబంధన

సడలించాలని రిటైరైన ఉపాధ్యాయుల విజ్ఞప్తి

చీలకలపూడి, జూలై 10: బీద విద్యార్థులు ప్రజ్ఞావంతులైనప్పటికీ, వారికి పోషణ సరిగా ఉండదు గనుక, కాలేజిలలోను, పాఠశాలల్లోను జరిపే పరీక్షలలో వారు ఉచిత విద్యార్థి వేతనాలు పొందుటకు నిర్ణయించిన 60 మార్కులు తెచ్చుకోవడం చాలా అరుదు. అదీ గాక విశ్వ విద్యాలయంవారు పరీక్షకు కూర్చున్న విద్యార్థులకు ప్రథమ తరగతి ఉత్తీర్ణతను ఇవ్వడమేలేదు. 60 మార్కులు తెచ్చుకొని, ప్రథమ తరగతిలో ఉత్తీర్ణులయ్యేవారుమంచిస్థాయిలోఉన్న ధనికుల పిల్లలే. గనుక, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉచిత విద్యార్థి వేతనాలు లభించేవిధంగా ఈ మార్కుల నిబంధన విషయాన్ని ప్రభుత్వము, విద్యాశాఖ డైరెక్టరు, విద్యార్థి వేతనాలు మంజూరుచేసే అధికారులు పునరాలోచించాలి. విద్యార్థి వేతనాలు మంజూరు చేయడానికి పరిగణించే మార్కులను 60 నుండి 50 కి తగ్గించాలని కోరుతూ, రిటైరైన ఉపాధ్యాయ, పండితుల సంఘ సమావేశం తీర్మానించింది.

గత 5 ఏండ్లలో మూడేండ్లు ప్రభుత్వంచే గుర్తించబడిన కెనండరీ స్కూళ్లలో పనిచేసిన ఉపాధ్యాయుల పేర్లేగాక, రిటైరైన ఉపాధ్యాయులతో సహా అందరి పేర్లనూ ఉపాధ్యాయ నియోజకవర్గం వోటర్ల జాబితాలో చేర్చాలని ఎన్నికల సంఘాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

సుబ్బారెడ్డిపాలెం హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు వార్షికోత్సవం

మీంజూరు, జూలై 6: పై పాఠశాల వార్షికోత్సవం గతసాయంత్రం మీంజూరు పంచాయితీ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎ. జయరామన్ అధ్యక్షతన జరిగినది. మద్రాసు రాష్ట్ర నిర్వాకశాఖ మంత్రి శ్రీ భక్తవత్సలం స్కూలు నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. శ్రీ డి. వి. రెడ్డి పంచాయితీ రేడియోను ప్రారంభించారు. శ్రీ టి. పి. ఏలుమలై (ఎం. ఎల్. ఎ.) పుస్తకభాండాగారాన్ని ప్రారంభించారు. స్వాగత వక్తాన్ని శ్రీ నాగరాజశర్మ చదివి మంత్రికి సమర్పించారు. ఆల్లా విద్యాశాఖాధికారి [illegible] కూడా వార్షికోత్సవానికి హాజరైనారు.

చిత్తూరు మున్సిపల్ మిడిల్ స్కూల్ వార్షికోత్సవం

చిత్తూరు, జూలై 5: నంతాపేటలోని మున్సిపల్ మాధ్యమిక పాఠశాల దశమ వార్షికోత్సవం యిటీవల పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ రాజేంద్రన్ అధ్యక్షతన జరిగినది. కమిషనర్ శ్రీ శేషేంద్రశర్మ విద్యార్థుల తలిదండ్రులు పాఠశాలకు యిచ్చే సహకారాన్ని గూర్చి మాట్లాడారు. బొమ్మ సముద్రం పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ సలీంగారావుకూడా ప్రసంగించారు. అధ్యక్షుడు శ్రీ రాజేంద్రన్ పిల్లలకు బహుమతులు పంచారు. హెడ్మాస్టరు శ్రీ రామయ్య వందన సమర్పణచేశారు.

మాయలూరులో మాధ్యమిక పాఠశాల ప్రారంభం

వాస్సం, జూలై 7: కొవెలకుంట్ల తాలూకా మాయలూరు గ్రామమునందు జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాలకు జూన్ 30 వ తేదీన శ్రీ జనపాల బాలవెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పాఠశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ కొర్రపాటి హనుమంతరెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. రామసుబ్బారెడ్డి గ్రామస్థులు, ఉపాధ్యాయవర్గానికి అన్ని విధాల సహకరించి, పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరుతూ, వందన సమర్పణ చేశారు. పంచాయితీ అధ్యక్షుడు శ్రీ వెంకటరామరెడ్డి పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. (ఒ.వి.)

జఫర్‌గడ్ పాఠశాల విద్యార్థి సంఘం

వరంగల్, జూలై 13: జఫర్‌గడ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు ఈనెల ఒకటవతేదీ హెడ్మాస్టర్ శ్రీ బి. రాజయ్య అధ్యక్షతన జరిగాయి. అధ్యక్షుడుగా పి. కాంతారెడ్డి, కార్యదర్శిగా కె. సత్యనారాయణమూర్తి ఎన్నుకోబడ్డారు. మరునాడు శ్రీ సిరికొండ రాంకిషన్ అధ్యక్షతన విద్యార్థి సంఘ ప్రారంభోత్సవ సమావేశం జరిగింది.

తాడిపత్రి సహకార పట్టణ బ్యాంకు

తాడిపత్రి, జూలై 6: తాడిపత్రి కో— ఆపరేటివ్ టవున్ బ్యాంకు (లిమిటెడ్) సర్వసభ్య సమావేశం యిటీవల క్రింది వారిని పాలకవర్గ సభ్యులుగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నది: శ్రీ యుతులు కర్నాటి రంగయ్య (శ్రేష్ఠి), రామదుగు వెంకట్రామ (శ్రేష్ఠి), వై. సూర్యప్రకాశరావు, బి. శ్రీనివాసరావు, జి. వాసుదేవరావు, చెన్నా గోవిందరాజులు, జి.డి.రంగస్వామి, శ్రీ కర్నాటి రంగయ్య (శ్రేష్ఠి) బ్యాంకు అధ్యక్షుడుగాను శ్రీ రామదుగు వెంకటస్వామి (శ్రేష్ఠి) ఉపాధ్యక్షుడుగాను, వై. సూర్యప్రకాశరావును కోశాధికారిగను పాలకవర్గం ఎన్నుకున్నది.

జామి చేనేత సహకారసంఘం

విశాఖపట్నంజిల్లా భీంగవరపుకోటతాలూకా జామి శ్రీ బసవేశ్వర చేనేతసహకార సంఘం శ్రీ దాసరి పాపయ్య అధ్యక్షతన సమావేశమై శ్రీ రొబ్బినారయ్య— మల్లికార్జునస్వామిని తిరిగి అధ్యక్షునిగా ఎన్నుకున్నది. శ్రీ యుతులు రొబ్బ వీరభద్రయ్య కార్యదర్శిగాను, కటకం సూర్యలింగం, పింజర్ల లచ్చిబాబు, బాసిన శ్రీ శైలం వర్కాల్జునస్వామి, దొడ్డిమూరి, అల్లంకి అప్పారావుగార్లు డైరెక్టర్లుగాను ఎన్నుకోబడ్డారు. మరునాడు శ్రీ సిరికొండ రాంకిషన్ అధ్యక్షతన విద్యార్థి సంఘ ప్రారంభోత్సవ సమావేశం జరిగింది.

రాజకీయ బాధితుల భూములు కౌల్దారీ బిల్లులో తొలగించాలి

నర్సాపురం తాలూకా సంఘం విజ్ఞప్తి

నర్సాపురం, జూలై 13: రాజకీయ బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన భూములను దేవాదాయ, ధర్మాదాయ భూములపై ప్రవేశపెట్టనున్న కౌలుదారీ బిల్లులో మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఇటీవల ఇక్కడ జరిగిన నర్సాపురం తాలూకా రాజకీయ బాధితుల సమావేశం తీర్మానించింది.

రాజకీయ బాధితుల కిచ్చిన భూములు చవటినేలలైనందున సాగులోకి తెచ్చుకోవడం హెచ్చు వ్యయప్రయాసలతో కూడుకొనియున్నదని, పైగా ఆ భూములు నివాస స్థలాలకు దూరంగా ఉన్నందున, దైనందిన జీవనవృత్తి మానుకొన వీలులేక, ఇతర రైతుల చేత సాగు చేయించుకొనుచున్నారని తీర్మానంలో సమావేశం పేర్కొన్నది.

తమ బిడ్డలకు, మనుమలకు ప్రభుత్వం వారిచ్చు బడి జీతాలు, పున్నకాలిచ్చే గ్రాంటులను సంవత్సరాంతమునగాక, ప్రతి నెలకు, లేక టరముకు సరిపుచ్చుకునేలాగున ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా కోరుతూ, మరొక తీర్మానం చేయబడినది. ప్రభుత్వము తంపెట్టిన రెట్టింపు భూమిపిస్తు రాజకీయ బాధితులకు మంజూరు చేయబడిన, కొత్తగా సాగుబడి చేయబడిన భూములకు వర్తింపచేయరాదని, రాజకీయ బాధితులకు మంజూరు చేయబడిన భూములను వెంటనే ఆయకట్టులో చేర్చింది, తగు నీటి వనరుల కలుగజేయాలని, ఇంకనూ మంజూరు చేయవలసిన భూములను వెంటనే మంజూరు చేయాలని, మంజూరుచేయబడిన భూములన్నిటినిశాశ్వతమండలంలోచేర్చుంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ, సమావేశం తీర్మానాలుచేసింది.

(స్వ. వి.)

శ్రీ పి. వి. నరసింహారావు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 13: న్యాయ సమాచార శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జూలై 20 వ సంగారెడ్డి [illegible] జిల్లానికి తిరిగి వస్తా [illegible]

వేపగుంటకు మాధ్యమిక పాఠశాల

వేపగుంట, జూలై 11: ఊళ్లు మధ్య విభేదాలు—పిల్లల చదువుకు స్వస్తి అనే శీర్షికక్రింద ప్రచురించబడిన విషయానికి సంబంధించి గూర్చి వేపగుంట మాధ్యమిక పాఠశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ చిరంజీవులు యిలా వ్రాస్తున్నారు:

"పరమేశ్వర మంగళం, వేపగుంట గ్రామాలమధ్య సాంఘిక సమస్యపై యేలాటి అభిప్రాయ భేదాలు లేవు. పరమేశ్వర మంగళం గ్రామంలో సీనియర్ బేసిక్ పాఠశాల ఉన్నది. వాస్తవమే. వేపగుంట గ్రామస్థులు వారి బాల బాలికలను పై సీనియర్ బేసిక్ పాఠశాలకు పంపుచుండిరి.

వేపగుంట ఆదర్శ గ్రామముగా వుండుటవలనను పై గ్రామపాఠశాలలో 5 వ తరగతిలో ఉత్తీర్ణులైన వారు ఎక్కువగా నుండుటచేతను జంట రైలు మార్గములున్నందున బాల బాలికలు జంట రైలుమార్గం దాటుటకు భీతి పడుటచేతను జంట రైలుమార్గమునకు పడమరగా వున్న 12 గ్రామాలకు కేంద్రముగా, అతి సమీపముగా వున్న కారణములవలన వేపగుంట గ్రామములో మాధ్యమిక పాఠశాల స్థాపనకు యెంతేని అవసరము కలదు. [illegible] జిల్లాపరిషత్ విద్యావిషయక స్థాయి సంఘము కూడ వేపగుంటలో మాధ్యమిక పాఠశాలను నెలకొల్పుటకు తీర్మానించి యున్నది. ప్రజల విరాళము రూ 8000/- చెల్లింపబడినది.

కాన ప్రభుత్వమువారు పై విషయములను బాగుగా పరిశీలించి అభిమతముగా వేపగుంట గ్రామమునకు [illegible] మిక పాఠశాలను [illegible]

సాహిత్య సమావేశం

సికింద్రాబాద్, జూలై 13: ఆంధ్ర విశ్వసాహితి తరపున గత 7వ తేది నారాయణగూడ నై. ఎం. సి. ఎ. లో శ్రీ అబ్బూరి రామకృష్ణారావు అధ్యక్షతన సాహిత్య సమావేశం జరిగినది. ఉర్దూ సాహిత్యమును గురించి శ్రీ ఎం. ఎస్. ఉపాధ్యాయ మాట్లాడారు. శ్రీ అబ్బూరి రామకృష్ణారావు అధ్యక్షోపన్యాసంలో తెలుగుభాషకు, ఉర్దూభాషకుగల సామరస్యాన్ని ప్రస్తావించి, ఏ భాషైనా స్వాభావికంగా పెంపొందాలని, ప్రజలలోనుండిరావాలనీ అన్నారు. ఆంధ్రవిశ్వసాహితి అధ్యక్షులు శ్రీ పోతుకూచి సాంబశివరావు ఆంధ్రవి శ్వసాహితి లక్ష్యాలను వివరించారు. ముందు జరుగబోయే సాహిత్య సమావేశానికి "సాహిత్యంలో వాస్తవికత విలువ" అన్నది చర్చనీయాంశంగా నిర్ణయించాలని శ్రీ ఎల్లెస్ హెచ్ మాంగ్వే రచించిన "ది వోల్టు మ్యాస్ అండ్ ది సీ" ని సభ్యుల చర్చకు ఎన్నుకున్నామని చెప్పారు. శ్రీ చంద్రమౌళి వందన సమర్పణ చేశారు.

నూజివీడు పరిషత్ ఉన్నత పాఠశాల

నూజివీడు, జూలై 13: స్థానిక పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ఇటీవల జరిగినది. ఈ సభకు శ్రీ పి. వి. రామచంద్రరావు (ఎం. ఎస్. సి.) కు ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేటు పి. హెచ్. డి. డిగ్రీ ఇచ్చింది.

ఉయ్యూరు అగ్నిప్రమాద బాధితులు

చీరలు, నగదు పంపకం

అమెరికన్ సంస్థచే మరొక 13 వేలు విరాళం

బందరు, జూలై 10: ఉయ్యూరు అగ్నిప్రమాదంలో నష్టపోయిన వారికి ఒక్కొక్కరికి రు 25 ల చొప్పున నగదు, స్త్రీలకు కొత్తచీరలు జిల్లాకలెక్టరు సతీమణి శ్రీమతి పిరికొకరీం గత 6 వ తేదీ మధ్యాహ్నం ఉయ్యూరులో పంచిపెట్టారు.

కృష్ణాజిల్లా ఉయ్యూరు గ్రామంలో వరుసగా నాల్గవరోజు అగ్నిప్రమాదాలు సంభవించి వేలాది ప్రజలు నిరాశ్రయులవడం, లక్షల విలువచేసే ఆస్తిపాస్తులు నష్టపోవడం పాఠకులకు విదితే సే.

కలెక్టరు సతీమణి 700 మందికి నగదు, చీరలు పంచిపెట్టారు. ఈ పంచినవాటి విలువ తొంభైవేల రు 20 వేలు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు శ్రీ కొక్కిని వెంకటరత్నం నివేదికను, బాధితుల జాబితాను చదివారు. అగ్నిప్రమాద బాధితుల సహాయార్థం ఉయ్యూరు పంచదారమిల్లు రు 5 వేలు, స్థానిక కూరగాయల వర్తకులు రు 450, విజయవాడ రోటరీక్లబ్ 100 చీరలు, విజయవాడ రోటరీవారు 50 చీరలు విరాళంగాయిచ్చారు. ఇతరత్రా చందాలుగా రు 15 వేలు వసూలైనది. గవర్నర్ శ్రీ సవార్ రెడ్ క్రాస్ నిధి నుండి రు 2 వేలు పంపారు.

త్వరలో అమెరికన్ మిషన్ వారు రు 13 వేలు పంపుతున్నారని, మరొకసారి పరిశీలించటం జరుగుతుందని వెల్లడించారు.

అగ్నిప్రమాదాలు సంభవించకుండా ఎలా కాపాడుకోవాల్సింది వివరిస్తూ శ్రీయుతులు సీతారామారావు, సీతారామన్, బాలచంద్రరావుగార్లు ప్రసంగించారు. బాధితుల సహాయార్థం పని చేస్తున్న వారిని కలెక్టరు శ్రీ కరీం అభినందించారు.

రాష్ట్ర రాజధానిలో కేంద్ర మంత్రులు

హైదరాబాదు, జూలై 13: గనులు, ఇంధన శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవియా 16 వ తేదీన రైలులో రాజధానికి వస్తారు. అదేరోజు విమానంలో బెంగుళూరు వెళ

హత్యానేరంలో యావజ్జీవ కారాగారశిక్ష రద్దు

అప్పీలులో హైకోర్టు తీర్పు

హైదరాబాద్, జులై 12: ఒక హత్యానేరంలో రాజమండ్రి అదనపు సెషన్సు జడ్జి విధించిన శిక్షపై తీవ్రాపేద అప్పారావు దాఖలు చేసుకున్న అప్పీలును హైకోర్టులో న్యాయమూర్తులు జస్టిస్ రెడ్డి, శ్రీ మీర్జాలు అంగీకరించి విచారణ కోర్టు అప్పారావుకు విధించిన యావజ్జీవ కారాగారవాస శిక్షను రద్దు చేశారు.

ప్రాసిక్యూషన్ వారి కథనము ఇలా వుంది "కరణం నాగన్న (మృతుడు) ఈశ్వరులలో నేరస్థులైన ఎంగలపూడి బుల్లి అబ్బాయికి, దివ్రా పెద అప్పారావుకు రు 25 లు చొప్పున బాకీ వున్నాడు. లోపకొత్తూరులో జీవనము గడపక నాగన్న 1960 ఆగస్టు 7 న భార్య, బిడ్డలతో ఊరునిడిచి పెడుతూవుండగా నేరస్థులు ఇద్దరు వానిని గ్రామంబయట రోడ్డుమీద నిలవజేసి డబ్బు ఇవ్వమని అడిగారు. దాని మీద ఘర్షణ జరిగింది. నేరస్థులలో ఒకరు నాగన్న చేతులు పట్టుకొనగా రెండవ నేరస్థుడు గొంతుపిసికాడు. నాగన్నను గ్రామంచేర్చారు కాని కొద్ది సేపటికి చనిపోయాడు.

అదనపు న్యాయమూర్తి ప్రత్యక్ష సాక్షులైన నాగన్న భార్య, కుమార్తెల సాక్ష్యమునమ్మి రెండవ ముద్దాయికి యావజ్జీవశిక్ష విధించారు. ఒకటవ ముద్దాయి పాత్ర సంశయాస్పదముగా తోచి న్యాయమూర్తి వానిని విడుదల చేశారు.

దీనిపైన రెండవ నేరస్థుడు తనకు విధించిన శిక్షపైన, ఒకటవ ముద్దాయి విడుదలపైన ప్రభుత్వము అప్పీలు దాఖలుచేశారు.

హత్యకు ఉద్దేశ్యము డొంకతిరుగుడుగా వుందనీ, డకైతీరా బట్టకోదలచిన వారు చంపివుండరని తీర్పులో న్యాయమూర్తి చెప్పారు. వైద్యసాక్ష్యమును బట్టి నాగన్న వెంటనే మరణించి వుండాలనీ మరణవాగ్మూలమని చెప్పబడుతున్నదానిని అంగీకరించుటకు వీలులేదని సాక్ష్యములో తెలిపి ఉన్నందున ప్రత్యక్ష సాక్షులిచ్చిన సాక్ష్యమునమ్మటానికి వీలులేదని చెప్పి అప్పీలును ఆమోదించి రెండవ నేరస్థునికి విధించిన యావజ్జీవ కారాగారవాస శిక్షను న్యాయమూర్తులు రద్దుచేశారు. ఒకటవ నేరస్థుని విడుదలపై ప్రభుత్వము పెట్టిన అప్పీలును త్రోసివేశారు.

శ్రీయుతులు అడవి రామారావు, ఎ. ఎస్. ఆర్. పంతులు నేరస్థుల తరఫున ప్రభుత్వము తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు హాజరయ్యారు.

జాతివిచక్షణ జాతీయోన్మాదం

సమితిలోకి రానీయరాదని బ్రిటిష్ మంత్రి హెచ్చరిక

లండన్, జులై 13: ఆధునిక ప్రపంచానికి సరియైన ప్రాతినిధ్యం లభించేవిధంగా భద్రతామండలిని సంస్కరించవలసి ఉన్నదనీ, అయితే రష్యా వీటో ఇందుకు అడ్డువస్తుందని బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హైంహామ్ నేడు సమితి సంఘం జనరల్ కౌన్సిల్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు. సమితి ఖర్చులో తమ వంతు చెల్లించని దేశము, చెల్లించే దేశంలో సమానమైన పలుకుబడిని కలిగివుండడం శుద్ధ తప్పు అని వివరించారు. ఇంకా ఇలా అన్నారు:

"పరస్పర సంబంధాలు కలిగిన ప్రపంచంలో వీలయినంత ఎక్కువమంది స్నేహితులను బ్రిటన్ పొందగలిగింది. పలసవాదం (సోవియట్ సామ్రాజ్యంలో తప్ప) క్షీణదశలో నున్నది. ఇక కొద్ది కాలానికి పలసవాద వ్యతిరేకులు చేసేదని ఏమీ ఉండదు"

"ఈ పరిస్థితులలో మేము సమితి ప్రణాళికను బలపరుస్తూనే ఉంటాము. సమితి చర్చలు, తదితర కార్యకలాపాలలో పూర్తిగా పాల్గొంటాము. మెజారిటీ నిర్ణయాలను, అవి సరియైనవని తోస్తే, బలపరుస్తాం. తప్పు అని భావిస్తే విమర్శిస్తాం. ప్రపంచ శాంతికి భంగకరమని మాకు నమ్మకం తోచిన వాటిని సమర్థించే నైతిక పలవత్తిని స్థాయికి ఎన్నడూ దిగజారము."

"శాంతి, శాంతియుత మార్పు, మానవాళి లర్థికాభివృద్ధి, ఇవి సమితి, బ్రిటన్‌ల ఉన్నత ఆశయాలు."

"కాంగోలో ఏదయినా రాజకీయ నిర్ణయాన్ని బలప్రయోగం ద్వారా విధించదలిస్తే వ్యవహారం సర్కుబాటు కాదు. ఆ వైఖరి మారితే కాంగోలో ప్రచ్ఛన్న యుద్ధం తప్పించవచ్చు."

"జాతి విచక్షణ, జాతీయోన్మాదం, ఇవి సమితిలో చొరబడితే దాన్ని ధ్వంసం చేస్తాయి. ఈ రెండింటినీ బాగా రెచ్చగొట్టి లాభం పొందేది కమ్యూనిజం. ప్రచ్ఛన్న యుద్ధం లేకపోయినా ఈ రెండూ ఉండేవేనని అంగీకరిస్తాను. ఈ రెంటినీ సమితిలో ప్రవేశపెట్టే ప్రయత్నాలను కొన్ని దేశాలు చేస్తున్నాయి అదేశాలను బయటపెట్టి వారి చర్యలను ఆపివేయకపోతే సమితి విచ్ఛిన్నమైపోతుంది."

"శాంతియుత మార్పుకు దోహదమివ్వని పద్ధతులలో కమ్యూనిస్టు పద్ధతి ఒకటి."

"ఆసియా, ఆఫ్రికాలో అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందినవి. అయినా వాటిల్లో వాటికి మంచి సంబంధాలు అంతగా లేవు. ఒకరి ప్రాంతంలో కాస్త మేర తనకు రావాలంటూ పొరుగువారు వాదిస్తున్నారు. ఇట్టి తగాదాలన్నీ శాంతియుతంగా సమితి ప్రధాన కార్యాలయంలో పరిష్కరించుకోవాలి. వీటిల్లో ఒక దురాక్రమణ విషయంలో సమితి ఇండించకపోగా ఏదోవిధంగా కళ్లు మూసుకు దాటింది. గోవా సంగతి అలా ఉంచండి. అది అంత గట్టి వ్యవహారం అయి ఉండవచ్చు, కారణాలు వేనవచ్చు. కాని, గట్టి వ్యవహారాలు దేశంలో చెడ్డ శాసనాలు తయారుచేసేందుకు దారితీస్తాయి. అవి అంతర్జాతీయ శాసనాలకు కూడా విరుద్ధం."

జాయింట్ పట్టాల విభజన

(1 వ పేజీ తరువాయి)

తీసుకొన్నది. వ్యవసాయ కూలీలకు ప్రత్యామ్నాయ పనులనుకల్పిస్తున్నారు. భూమిశిస్తు వసూళ్లు నిలుపుచేయాలని, లేక తగ్గించాలని, తిక్కోవీ రుణాలను, సబ్సిడీలను మంజూరుచేయాలని ఉత్తరువులు జారీచేశారు. ఈ కార్యకలాపాలన్నింటికీ ఖర్చుక్రింద రు 2కి లక్షలు మంజూరుచేయడం జరిగింది.

కొన్ని ప్రాంతాలలో కరువు పరిస్థితులు మళ్ళీ ఏర్పడకుండా నివారించడానికి శాశ్వత నివారణ ముసాయిదా పథకాలను ప్రభుత్వం రూపొందించింది. మూడేళ్ళపాటు క్రమనివారణకు రు 8 కోట్ల ఖర్చుతో తూడుకొన్న ఒక సమగ్ర పథకాన్ని తయారుచేయడానికి ప్రభుత్వం సంకల్పించింది.

1961-62 లో శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరిజిల్లాలలోని 29 గ్రామాలలో అగ్నిప్రమాదాలకు గురి అయినవారి సహాయార్థం రు 2,04,735 లు మంజూరు చేశారు.

అంధ్రలో ఎస్టేట్ల రద్దు: స్వాధీనం చేసుకున్న ఎస్టేట్ల సంఖ్య: జమీందారీ 1048, మెఖాసాదారుల ఎస్టేట్లు: 939, 1936 పూర్వపు ఈనాములు: 1,104 1936 దరిమిలా ఈనాములు: 867, 1956 దరిమిలా ఈనాములు 164 వాటాదారుల ఎస్టేట్లు 6,842.

తెలంగాణాలోని జాగీర్లు: తెలంగాణా ప్రాంతంలోవున్న మొత్తం 947 జాగీర్లలో (మిశ్రమ జాగీర్లతో సహా) 697 జాగీర్లకు పరిహార మొత్తం నిర్ణయమయింది. మిగతా 250 జాగీర్లకు పరిహారాన్ని చెల్లించాలని నిర్ణయమయింది.

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) జాగీర్ పరిహార చట్టంక్రింద తిరిగి జాగీర్దార్లకు ఈ పరిహార మొత్తం చెల్లించ సవరంలేదని నిశ్చయింపబడింది. అయితేకొన్ని మరతులనుపరించి ఈ నిర్ణయం అమలు జరుగుతుంది. 1960 ఏప్రిల్ 1 నాటికి 60 ఏళ్లు పైబడిన వారికి, భర్తృవిహీనలకు, అంధులకు, మైనర్లకు వికలాంగులకు ఈ సొమ్ము చెల్లించవచ్చునని నిర్ణయించారు.

భూ సంస్కరణ: ఆంధ్రప్రదేశ్ భూకమతాల చట్టం 1961, 1961 జూన్ 1 నుంచి అమలులోకి వచ్చింది. నిర్ణయింపబడిన కమతాలకు మించిన భూ నివసతివున్న భూస్వాములకు తమ మొత్తం భూవసతి తెలుపవలసిందిగా నోటీసులు వెళ్ళాయి. దాదాపు ఆన్ని జిల్లాలలోను నోటీసులు పంపించడం పూర్తయింది. భూ వసతి వివరాలను పరిశీలించడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ జాగీర్దారీ బిల్లును (1962) ప్రస్తుత సమావేశంలో ప్రవేశపెడతారు.

హైదరాబాదు చిన్న కమతాలను రద్దుచేసే శాసనాన్ని ఆంధ్రప్రాంతానికి కూడా వర్తింపచేసే సమస్య ప్రభుత్వపరిశీలనలో వున్నది. ఆ శాసనాన్ని విస్తరించేముందు కొన్ని సవరణలు కూడా చేస్తారు.

రెవెన్యూ శాఖ అధ్వర్యంక్రిందనున్న చిన్న నీటిపనగుల పనులను రు 16 లక్షలు మూడవ ప్రణాళికా కాలంలో వ్యయపరుస్తారు. 1961 ఏప్రిల్ నుంచి ఈ చిన్న నీటిపనగుల పనులకు, పంచాయితీ సమితులకు, పరిషత్తులకు అప్పగించడం జరిగింది.

రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలోను జరిగిన సర్వేపనిని, ఆంధ్రప్రాంతంలో సెటిల్‌మెంట్ పనినిగురించి మంత్రి వివరించారు.

రెవెన్యూకు సంబంధించిన చట్టాల క్రోడీకరణ పూర్తయిందని, రాష్ట్ర లాకమిషన్ 'నిపుణిక సమర్పించిందనీ, రెవెన్యూబోర్డువారు దానిని పరిశీలిస్తున్నారని శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

గ్రామోద్యోగుల సమస్యలు

ఆంధ్రప్రాంతంలో 9,779 కరణములు, 10,626 మంది గ్రామ మునసబులు, 26,956 గ్రామనౌకర్లు వున్నారని, తెలంగాణాప్రాంతంలో 7,821 మంది పట్వారీలు, 8,803 మంది మాలి పటేళ్లు, 8,551 మంది పోలీసుపటేళ్లు, 19,387 మంది సేట్ సింధీలు, 8,785 మంది నీరాడీలు వున్నారని తెలియజేశారు.

వంశపారంపర్యపు హక్కు రద్దు చేసి గ్రామోద్యోగులకు నియామకాలు జరుగుతున్నాయనీ, అయితే ఈ ముఖ్య సూత్రీకరణ తీర్పువల్ల ఆ సూత్రం రాజ్యాంగ విరుద్ధమని నిర్ణయించుందని, వంశపారంపర్యపు హక్కు రద్దు చేసి గ్రామోద్యోగుల వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడానికి రెవెన్యూబోర్డు ప్రథమ పథకాలు శ్రీ కె. ఎమ్. ఉన్నితన్ అధ్యక్షతన ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించామని, పని పరిస్థితులను వేతనాలను సూచిస్తూ ఈ సంఘం తమ నివేదికను సమర్పించిందని మంత్రి వివరించారు.

నిషేధకాలోని వివిధ సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తోందని, సిఫారసులు అత్యంత ప్రాముఖ్యత వహించియున్నందున, పరిశీలనకు కొంత కాలం పడుతుందని, అందుచేత, తాత్కాలిక పథకం గా గ్రామోద్యోగులకు వేతనాలక్రింద రు 82 లక్షలు మంజూరుచేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు.

గ్రామోద్యోగులకు కరువుభత్యం ప్రయాణపు భత్యాలను గురించి ఉత్తరువులు వెళ్ళాయనీ, నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు విద్య, వైద్య సౌకర్యాలనుగురించి ప్రభుత్వ వేళ్ళాయని, హ్యాంపు వెండర్లను నియమించే టప్పుడు గ్రామోద్యోగులకు మొదటి ప్రాధాన్య మివ్వాలని, బాంచి పోస్టుమాస్టర్ల ఉద్యోగాలకు కూడా వారిని నియమించేటట్లు చూడాలని ప్రభుత్వం నిశ్చయించిందని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

సవరణ

ఆదివారము జులై 15 వ తేదీ పత్రికలో 8 వ పుట అయిదవకాలంలో ఆఖరుపేరా "ఇక స్వంత వ్యవసాయం కోసము" దగ్గరనుంచి "సమన్వయం పేరుతో అసక్తికైన చట్టము తేవద్దు" వరకు వున్న భాగము శ్రీ సుందర్యాగారి ప్రసంగములోనిదని పాఠకులు గమనించ ప్రార్థన.

మాస్కో శాంతిసభలో చైనాప్రతినిధులు 14గురే

—రష్యన్ల విభ్రాంతి

మాస్కో, జులై 15: ఇక్కడ జరుగనున్న ప్రపంచ శాంతి సభకు చైనా నుంచి 14 గురు ప్రతినిధులు మాత్రమే హాజరైనట్లుసోవియట్ బృంద ప్రతినిధి నిన్న వెల్లడించినప్పుడు ప్రేక్షకుల గాలరీలో కూర్చున్న రష్యన్లు నివ్వెరపోయారు.

ఆయా దేశాలనుంచి వచ్చిన ప్రతినిధివర్గాలలో ఎందరెందరు సభ్యులున్నదీ అయిన చదివారు.

ఆయా ప్రతినిధివర్గాల సంఖ్య: అమెరికా -190; చైనాలో 174; బ్రిటన్ - 142; భారతదేశం 130; ఫ్రాన్స్ - 118; ఇటలీ - 105; జపాన్ - 104; సోవియట్ యూనియన్-101; అర్జెంటైనా-75; కెనడా-54.

విశ్వకిరణ పరిశోధన

కోతులు, సీమఎలుకలు ఉరిడీలు ఆకాశయాత్ర

కాలిఫోర్నియా, జులై 14:— రెండు కోతులు నాలుగు సీమ ఎలుకలు ఒక "అర" నిండా ఉరిడీలు పురుగులు పెట్టి ఒక పెద్ద "బెలూన్"కు యిక్కట్టుంచి 453 గంటలపాటు ఆకాశంలో చాలా ఎత్తున కాస్మిక్ కిరణాల ప్రభావంగల స్థాయికి పంపించారు.

ప్రాథమికంగావచ్చే కాస్మిక్ కిరణాలలో సగభాగం ప్రభావం వీటిమీద పడుతుంది. పరిశోధనలకు యిది మేలు చేస్తుంది.

విజయవాడ పురపాలక సంఘం

సెప్టెంబర్‌లో ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 15: పురపాలక సంఘానికి 86 మంది సభ్యులను ఎన్నుకొనుటకు విజయవాడలో ఎన్నికలు సెప్టెంబరు నెలలో జరుగుతాయి. కమ్యూనిస్టు అభిమానుల ప్రాబల్యముగా వున్నప్పుడు రెండున్నరసంవత్సరాల క్రితము ఈ పురపాలక సంఘాన్ని రద్దు చేశారు.

ప్రస్తుతపు సూచనల ననుసరించి ఆగస్టు 12 నుండి నామినేషనులు స్వీకరిస్తారు. కొత్తకవున్సిల్ సెప్టెంబరు 6 నుండి ఏర్పడుతుంది.

బొగ్గు వ్యవహారాల మండలి వికేంద్రీకరణ

ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి వెల్లడి: కంట్రోలర్ల అధికారాలు తగ్గించే సంకల్పం

నాగపూరు, జులై 15:

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ, బొగ్గు విషయాల మండలి, పరిపాలనా వ్యవస్థను వికేంద్రీకరించడం గురించి, అధికోత్పత్తికి, సారరక్షణకు, బొగ్గు పంపిణీకి, వీలుగా బొగ్గు కంట్రోలర్ల అధికారాలను సవరించడం గురించి ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నదని కేంద్ర గనుల - ఇంధనం శాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు వెల్లడించారు.

మధ్యప్రదేశ్‌లోని చిందాలా సమీపానగల పెన్-కన్‌హాన్ బొగ్గు గనులను సందర్శించి ఈ ఉదయమే శ్రీ మాలవియా ఇక్కడకు తిరిగివచ్చారు. విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ మాలవియా ఇంకా ఇలాఅన్నారు.

"బొగ్గు అభివృద్ధి సంస్థ బొగ్గు ఉత్పత్తి విషయంలో భారతప్రభుత్వం తిరుగుల పూర్తి అధికారాలు కలది. ఇప్పుడు ఆ వ్యవస్థను వికేంద్రీకరించాల్సిన సమయంవచ్చింది."

"బొగ్గు రకాలను నిర్ణయించడంలో కొంతమార్పు చేయాలనికూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది, గనుల యజమానుల సమస్యలన్నీ ప్రభుత్వానికి తెలుసు. కనుక గేడింగు సవరణవల్ల వారందరికీ తృప్తి కలుగుతుందని ఆశిస్తున్నాను."

"బొగ్గు అభివృద్ధిసంస్థ త్వరలో నాగపూరుజిల్లా ఉమర్ ప్రాంతంనుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఇక్కడ నుంచి ఇది మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లకు లభిస్తుంది. నాగపూరు, దాని పరిసరాలలోవున్న బొగ్గు గనులకు కేంద్రం పీలయిన సహాయం అందిస్తుంది. అయితే దశలవారీగా ఉత్పత్తి పెంచగలమని వారు హామీనివ్వాలి. కావలిస్తే అందుకు తగ్గ సౌకర్యాలు ఏర్పరచగలం. మూడువరకం బొగ్గు ఉత్పత్తికి కేంద్రం సబ్సిడీ ఇస్తుంది. అయితే ఎక్కువ ఉత్పత్తి చేయాలి.

"ఇక్కడ బొగ్గు ఉత్పత్తి తక్కువ లభించేదికూడా స్వల్పం. కనుక లాభదాయకం కాకపోతే వాటిని కలిపివేసి ఒక్కటిగా బలంగా రూపొందించాలి. ప్రభుత్వం మంజూరుచేసిన కొత్తను అమ్మరాదు. అనేక సందర్భాలలో ఇలా తిరిగి కొలుకిచ్చిన సంగతి తెలుసును. ఈ పద్ధతిని ప్రభుత్వం సహించదు."

"బొగ్గు ను ఉత్పత్తి చేయలేకపోతే ప్రభుత్వానికి లాగనులను తిరిగి ఇచ్చివేసి తను పరిహారాన్ని పొందవచ్చు."

"బొగ్గు గనులను కలిపివేయు మనలంగలఅర్థం జాతీయం చేయదలచామని గాదు. కొత్తను తిరిగి ఇంకొకరికి మార్చడం ప్రభుత్వం సహించదు. పైగా వీటిని నిరోధించడానికి తగుచిర్యలు శాసనాలను సవరిస్తుంది. బోలెడు కాళ్లు అలాగే ఖాళీగా వున్నవి. ఇది దురదృష్టకరం. ఇకనయినా ఆ కాలుదారులు పనిప్రారంభిస్తారని ఆశిస్తాను."

"పలుకుబడి, సోత్రుతిగల ప్రముఖులు కొందరు ఇలా కాలుకు తీసుకుని పని ప్రారంభించకుండా వున్నారు. వారు చిన్న గనుల యజమానులనుంచి బొగ్గు కొంటారు. దాదాపు 40 శాతం కాళ్లు గొప్పవారి చేతులలోవున్నవి. కాని వారు నిల్వల నుంచి 1/6 వంతు కూడా వుత్పత్తి చేయడంలేదు. వారు వుత్పత్తి చేయకపోతే గనులను తిరిగి ప్రభుత్వానికివ్వడం నుంచిది".

"ప్రభుత్వం బొగ్గు గనులను జాతీయం చేయదలచలేదు. కాని అది తప్పని పరిస్థితి అయితేమాత్రం అందుకు వెనుకాడదు. ప్రభుత్వం ఋణాలివ్వగలదు, సాంకేతిక సహాయం వగైరా అందించగలదు. అయితే ఆసహాయాలు పొందేవారు అధికంగా వుత్పత్తిచేస్తామని ముందు హామీనివ్వాలి."

సెప్టెంబర్‌లో నెహ్రూ కైరో ప్రయాణం

కైరో జులై 14: సెప్టెంబర్ లో బహుశా ప్రధాని నెహ్రూ కైరో వెళ్లగలరని తెలుస్తోంది. దీనిగురించి యింకా కార్యక్రమము తెలియదుగాని, అధ్యక్షుడు నాసర్ స్వయంగా యీ విషయమై కుతూహలం చూపుతున్నట్లు తెలుస్తోంది.

ఆలిటాలియా విమాన ప్రమాదం

శవాల గుర్తింపుకు కమిటీ ఏర్పాటు

పూనా, జులై 12: గత శనివారం నాటి ఆలిటాలియా జెట్ విమాన ప్రమాదంలో మరణించినవారి శవాలను గుర్తుపట్టే వ్యవహారాన్ని చూసుకోవటానికి ఇవటి ససూన్ ఆస్పత్రి ప్రధాన వైద్యాధికారి డా. ఎస్. జె. మెండాంకా అధ్యక్షులుగా మొత్తం ముగ్గురి సభ్యుల సంఘం ఏర్పాటు చేయబడింది.

ఈ సంఘం శవాలను పరిశీలించి, వాటిని మూడురకాలుగా విభజిస్తుందని డా. మెండాంకా పత్రికా ప్రతినిధులతో వెల్లడి చేశారు. పోల్చుకోవటం సాధ్యంకాని శవాల సన్నింటిని ఒక జట్టుగా, శారీరక గుర్తులవల్ల పోల్చుకునే అవకాశమున్న శవాలను మరొక జట్టుగా నంటేమిటి వస్త్రాలు తదితర ఆధారాలు కలిగి వుండి గుర్తు పట్టటానికి అవకాశమిచ్చే శవాలను ఇంకొక జట్టుగా విడదీస్తారు. శవాల శారీరక గుర్తులు పట్టినవి ఒకటో రెండో ఉదయం 10 గంటలకు మృతుల బంధువులకు చదివి వినిపిస్తారు. ఇలా చేస్తే అవసరం పోల్చుకోవటం తేలికవుతుంది.

5 రోజులపాటు బైట వదిలివేయటంచే చాలా శవాలు బాగా కుళ్ళిపోయాయనీ, వాటిని శుభ్రపరిచిఉంచటం కష్టమని తెలుస్తున్నది. పెక్కు శవాలను కొద్దిగా ముట్టుకుంటే చాలు మాంసం క్రిందపడిపోతున్నది. అందుకని వాటిని ఏమాత్రం కదిలిస్తూ పోలిక పట్టటం సాధ్యమైపోతుంది.

మరో రెండు శవాలను నేడు పసాన్ ఆస్పత్రిలో పోలికపట్టటం జరిగింది. అవి విమాన చోదకుడు, కమాండెంట్ లిగిక్యాట్రిని బాంబాయి జర్నలిస్టు శ్రీ బి. డి. భగియా శవాలు. ఈ శవాలనింకా వారి బంధువులకు అప్పగించలేదు. ఇంతకుముందు కుమారి సూర్యలతా జోషి శవాన్ని వారి బంధువుల కప్పగించటం జరిగింది. ఇప్పటికి మొత్తం ముగ్గురి శవాలను పోల్చుకున్నారు.

ఈ వివరాలను ఆలిటాలియా ప్రజా వ్యవహారాల మేనేజర్ ట్రెస్ట్రస్ట్ విలేఖరికి వెల్లడి చేశారు.

ఒక శవం వేలికున్న ఉంగరాన్నిచూసి తమ భార్య శవంగా గుర్తు పట్టిన ఒకరు తర్వాత ఆమెది కాదని చెప్పారు.

మరో శవం మీనాన సిబ్బందిలో ఒకరిదిగా అనుమానిస్తున్నారు.

నిన్న అస్పత్రికి నింగిరినుండి 10 శవాలను చేరవేశారు. ఆ శవాలలోదే పై శవం. నేటి మధ్యాహ్నానికి మరో 35 శవాలను చేరవేశారు. మిగతా శవాలను నేటి రాత్రికి పూనాకు చేర్చగలరని భావిస్తున్నారు.

పూనాకు కిశేబరాల తరలింపు

పూనా, జులై 14: ఆల్ ఇటాలియా విమానప్రమాదంలో మరణించిన వారి శవాలను ప్రదర్శనం నుండి యిక్కడికి తరలించారు.

బొంబాయి కాలేజి విద్యార్థిని కుమారిఘోష్ కళేబరాన్ని 11 వ తేదీన జూనార్‌లో అంత్యక్రియలు చేశారు. మిగిలిన 93 శవాలనూ ఇక్కడ సస్సూన్ వైద్యశాలకు చేర్చారు. ఇప్పటికి 86 శవాలను గుర్తించటం జరిగింది. వారిలో ఆరింటిని బంధువుల కప్పగించారు. మిగిలిన శవాల గుర్తింపుకొరకు వాటిపై వున్న పుట్టుమచ్చలు తదితర గుర్తుల జాబితాను వైద్యశాల అధికారులు తయారుచేస్తున్నారు.

ఆగస్టు 3 న బెంగుళూరు రాష్ట్రపతి రాక

బెంగుళూరు, జులై 14: రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ మైసూరులో సి. ఇ. యస్. పథకం ప్రారంభించే నిమిత్తము ఆగస్టు 3 వ తేదీన బెంగుళూరు వస్తారు. వారు బెంగుళూరులోని కార్యక్రమాలనుకూడా పూర్తి చేస్తారు.

లఢక్ ప్రాంతంలో చైనాసేనలు పూర్తిగా వైదొలగాలని శ్రీ నెహ్రూ ఆకాంక్ష

గాల్వన్ లోయవద్ద కొంత వెనక్కు తగ్గినందుకు ప్రధాని హర్షం

భారత సైనికుల ధైర్య స్థైర్యాల ప్రశంస:

విదేశీసేనలు చొచ్చుకువస్తే సహించమని స్పష్టీకరణ

తుంకూరు (మైసూరు), జులై 15:

గాల్వన్‌లోయలో భారతసైనికస్థావరాన్ని చుట్టుముట్టిన చైనాసేనలు కొంతమటుకు వెనుకకు తగ్గినందుకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ హర్షించారు. చైనాసేనలు పూర్తిగా వైదొలగుతాయనే తానాశిస్తున్నాననిఅన్నారు.

భారతసైన్యాలు ఎంతో ధైర్యస్థయిర్యాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. "మనంతట మనం ఎలాటి సంఘర్షణ తెచ్చిపెట్టం. విదేశీసేనలు మనల్ని వెనక్కు నెట్టితే సహించేదిలేదు" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

ఇవాళ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చైనా సరిహద్దున తాజా పరిస్థితిపై మీ రేమైనా చెబుతారాఅని ప్రధానమంత్రిని అడగ్గా వారిలా అన్నారు "ఈ సరిహద్దు సైనికచౌకీలు హిమాలయాలలో చాలా సమున్నతమైన ప్రదేశాలలో ఉన్నవి, వాటిని కాపాడాలంటే చాలా కష్టపడాలి. ఎంతో ధైర్యస్థైర్యాలు, కృతనిశ్చయం ఉన్నవారు అక్కడ అవసరం. ఈ క్లిష్ట పరిస్థితులను, మనం అలేపనిగా ఎదుర్కొంటూఉండాలి వాళ్లు (భారత సైనికులు) ఈ పని నిర్వహించడంలో చాలా ధైర్యంచూపారు."

"మనంతట మనం ఎలాంటి సంఘర్షణ తెచ్చిపెట్టం. విదేశీసేనలు మనల్ని వెనక్కి నెట్టాలని చూస్తే సహించేదిలేదు. కాబట్టి అక్కడఉన్న (సైనిక చౌకీలు) సరించి, తిమస్థావరాల అంటిపెట్టుకొని ఉన్నారు. చైనాసైన్యాలుకొంతమటుకు వెనకకు తగ్గినందుకు సంతోషం. వాళ్లు పూర్తిగా వైదొలగుతారనే నా ఆశ."

అంతకుముందు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ స్థానిక హైస్కూలు ఆవరణలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తు సరిహద్దు పరిస్థితి ప్రస్తావించారు. "ఇటీవల కొంచెం రోజులుగా మన సరిహద్దులవద్ద క్లిష్టపరిస్థితులు సంప్రాప్తించినట్లు మీరు విన్నే ఉంటారు. చైనా సేనలవల్ల కొన్నిచిక్కులు వచ్చాయి. మన సైన్యాలు ఎంతో ధైర్యస్థయిర్యాలతోపట్టుదలతో క్లిష్ట పరిస్థితి నెదిరించి నిలబడ్డాయి."

"ఈ తీరానినుంచి, ఇటు దక్షిణాది నుంచి వచ్చిన మనసేనలు హిమాలయాలంతటా మన సరిహద్దులను రక్షిస్తున్నాయి; ఎంతో ఎత్తైన ప్రదేశాలలో 16 17 వేల అడుగుల ఎత్తున ఈ రక్షణ నిర్వహిస్తున్నాయి. హిమపాతాన్ని, చిత్తడి ప్రదేశాలను లెఖ్ఖ చేయకుండా పరిహద్దుల రక్షణలు తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తున్నారు. భారతదేశాన్ని కాపాడుతున్నారు. ఈ తీరానగాని, దక్షిణానికాని ఎక్కడైనా మాతృభూమి నిరక్షించడమంటే, ప్రతిభారతపౌరుని శ్రేయస్సును రక్షించడమే ఏ జాతి అయినా తన పవిత్రభూమిని రక్షించుకోలేక పోయిందంటే ఆజాతి నిర్వీర్యమై అధః పతితమౌతుంది" అని నెహ్రూ హెచ్చరించారు.

శ్రీ జయప్రకాష్ లండన్ ప్రయాణం

పాట్నా, జులై 13: సర్వోదయ నాయకుడు, ప్రపంచ శాంతి సేన సహాధ్యక్షుడు, శ్రీ జయప్రకాష్ నారాయణ్ లండన్‌లో జులై 29 నుండి ఆగస్టు 2 వరకు జరుగనున్న శాంతి సేన కేంద్ర సంఘం సమావేశంలో పాల్గొనటానికి జులై 26 న ఢిల్లీ నుండి విమానంలో లండన్ వెళ్ళనున్నారు.

కేంద్ర సంఘంలోని ఇతర భారతీయ సభ్యులు శ్రీయుతులు సిద్ధరాజ్ ఢోబాజ్. రామచంద్రన్, శ్రీమతి ఆసాదేవి త్రాయ నాయకం కూడా శ్రీనారాయణ్ వెంట వెళ్ళగలరని భావిస్తున్నారు.

"దేశసేవకు మించిన ఉత్తమ మతం లేదు"

ద్వేషాలు రగిలించే మతాల ప్రభావం నుండి బయటపడాలని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

తుంకూరు, జులై 15:

దేశానికీ, మాతృభూమికి సేవచేయడం అన్నిటికంటె గొప్పమతమని. దానిని ప్రజలు బాగా అలవరచుకుంటే మిగిలిన మతాలన్నీ సహాయపడగలవని. లేని పక్షంలో అంతా నాశనమై పోగలరని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ పాలిటెక్నిక్‌కు క్రోరంథోత్సవం చేస్తూ సూచించారు.

ఆర్యన్ హైస్కూలుకు కంసాపనచేశారు. హిందీలో ప్రసంగపత్రాలను పంచిపెట్టారు. పురపాలకుల పౌరసన్మానానికి సమాధానమిచ్చారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా ప్రసంగించారు.

"హిందూ, ఇస్లాం, క్రైస్తవ, బౌద్ధ మతాలు అనేకం వున్నాయి. అన్నీ ఈ దేశంలో వున్నట్టివే. ఒకటొకరు గౌరవించుకోవాలి."

"ప్రజలను ఐక్యపరచి ఒకటిగాచేసే మతం మంచిదే. కాని వారిని చీలదీసే విద్వేషాలు, వైరుధ్యాలు రేకెత్తిస్తే మాత్రం అది చాలా చెడ్డది. కనుక మన దేశాన్ని బలీనపరచిన ఈ మతం యొక్క దుష్ఫలితాలనుంచి కాపాడుకోవలసి వున్నది."

"దేశైక్యత చాలా ముఖ్యం. దేశం ముందుకు పోతున్నదంటే ప్రజలంతా పురోగమిస్తారు. లేదంటే అంతా నష్టపడుతారు. రాష్ట్రీయ, కుల, మత విషయాలగురించి అంతగా ఆలోచించరాదు. అంతా భారతీయులమనే భావాన్ని బలంగా పాతుకు నేట్లు చేయాలి. భారతకుటుంబ సభ్యులమన్న భావం బలపడాలి."

"ఈవాడు ఎన్నో సమస్యలను మనం ఎదుర్కొంటున్నాం. వీటిలో జాతీయ సమైక్యత చాలా ముఖ్యం. అదే దేశాన్ని ఏకంచేసి బలం చేకూర్చేది. అది లేనిదే మన ప్రయత్నాలన్నీ వృథా. మనం దక్షిణాదిన వుండనీ, ఉత్తరాదిన వుండనీ, ఐక్యతే మన ప్రధాన లక్ష్యం. మనం ఒకే దేశవాసులం. మన మధ్య అనేక బంధాలున్నాయి. ఇది మన వారసత్వం. దీన్ని సంరక్షించుకోవాలి."

"40 కోట్లమంది ప్రజలను ఉన్నతస్థాయికి గొనిపోవడం చా



ప్రగతి సమితి సమాలోచనల నలభామండలి తొలి సమావేశానికి ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యాయులు శ్రీ కుల్లూరీలాల్ వందా ప్రారంభోపన్యాసం యిస్తున్న దృశ్యం. ఈ సమావేశం జూలై 10 వ తేదీన ప్రణాళికా భవనంలో జరిగింది

గ్రామ లఘుపరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం

జూలై 21, 22 తేదీల్లో ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, జూలై 15: గ్రామీణ ప్రాంతాలలో లఘుపరిశ్రమల విస్తృతాభివృద్ధి కార్యక్రమంగూర్చి పరిశీలించటానికి ప్రణాళికాసంఘం జూలై 21, 22 తేదీల్లో ఇచట ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నది.

రాష్ట్రప్రభుత్వాల ప్రతిపాదనలను 40 ఎన్నో బడిన ప్రాంతాలలో అమలు చేసే అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి వివరాలు సేకరించటం ఈ సమావేశపు ముఖ్య లక్ష్యం. గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టులకు ప్రాంతాల ఎన్నిక, ప్రాజెక్టు ప్రాంతాలకు లఘుపరిశ్రమల ఎన్నిక, గ్రామీణ పరిశ్రమల కార్యక్రమ రచన మొదలైన అంశాలు కూడా దర్శలోకి రావచ్చును.

ఈ సమావేశానికి రాష్ట్రాల ప్రతినిధులు, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన ఆ భా. సంస్థల ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నారు. ప్రణాళికా సంఘంలోని గ్రామీణ పరిశ్రమల ప్రణాళికా కమిటీ సభ్యులు కూడా ఆహ్వానింపబడ్డారు.

హంగరీకిఎగుమతుల అవకాశం

ఆంధ్ర వాణిజ్య మండలిలో కార్యదర్శి వెంకట్రామన్ హామీ

ముద్రాసు, జూలై 13: హంగరీ తిరుగుతిచేసుకునే చరుకులను పరిశీలించి బాటిలో ఏయే బాటినిభారతదేశం యివ్వగలదు అనే వివరాలను సాధ్యమైనంత త్వరగా తాను యిచ్చే ప్రయత్నం చేస్తానని, హంగరీకి రెండో వాణిజ్య కార్యదర్శిగా నియుక్తుడైన శ్రీ ఎస్. వెంకట్రామన్ ఆంధ్ర వాణిజ్యమండలి సభలో నిన్న హామీ యిచ్చారు. శ్రీ పరకరాజు జెలేందర్ శ్రీ వంకట్రామన్‌కు స్వాగతంచెబుతూ ఈ రెండు దేశాల వాణిజ్యంలోను గల వ్యత్యాసాన్ని వివరించి దీనిని సమన్వయపరిచి ఎగుమతుల అభివృద్ధికి తోడ్పడుమని కోరారు. శ్రీ జెలేందర్ వందన సమర్పణతో సభ ముగిసింది.

శాస్త్రజ్ఞానం లేనిదే అభివృద్ధి మృగ్యం

విశ్వేశ్వరయ్య పారిశ్రామిక సాంకేతిక ప్రదర్శనశాల ప్రారంభిస్తూ నెహ్రూ హెచ్చరిక

బెంగుళూరు, జూలై 14:

ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాల నవగాహన చేసుకోవటం ద్వారానే ఆసియా దేశాలు అభివృద్ధి చెందగలవని ప్రధాని

నెహ్రూ నేడిక్కడ డా॥ విశ్వేశ్వరయ్య పారిశ్రామిక సాంకేతిక ప్రదర్శనశాలను ప్రారంభిస్తూ అన్నారు.

శాస్త్ర సాంకేతిక విజ్ఞానాల నవగాహన చేసుకోవటం అంటే ఇతర దేశాలు చేసిన పనిని మక్కీకి మక్కీగా అనుసరించటం కాదు. మన సంస్కృతినూ, తత్వాన్ని కోల్పోవటమూ కాదు. ఆధునిక ప్రపంచాన్ని అవగాహన చేసుకోకపోతే మన లో ఎన్ని సద్గుణాలు ఉన్నా మనం అంతరించిపోతాం అని ప్రధాని అన్నారు.

శాస్త్రీయవిజ్ఞానం, ఆధ్యాత్మిక చింతనలను గురించి ప్రస్తావించి ప్రధాని మంత్రి ఆధునిక ప్రపంచ అసితత్వానికి ప్రగతికి ఈ రెండూ ముఖ్యమనీ, రెంటిలో ఏదిలేకున్నా మనం అంతరిస్తామనీ ఆయన అన్నారు.

శాస్త్ర సాంకేతిక అభివృద్ధిద్వారా ప్రపంచంలో వచ్చిన బృహత్పరిణామాలనూ, పాశ్చాత్య రాజ్యాలలోనూ అమెరికాలోనూ వచ్చిన మార్పులనూ ప్రస్తావించి శ్రీ నెహ్రూ 'భారతదేశంలో చాలా అభివృద్ధిజరిగింది. అయినా శాస్త్ర సాంకేతిక విజ్ఞానాభివృద్ధివల్ల మనం లబ్ధిపొందలేదు' అని అన్నారు.

'భారతదేశంలో సహజసంపద అపారంగాఉంది. అయినా ఆధునిక శాస్త్ర విజ్ఞానాని భారతీయులు వినియోగించుకోలేక పోయారు. మొగలాయిలకాలంలో నే మన దేశానికి ముద్రణయంత్రాలొచ్చాయి. కాని మనవాళ్లు దాని ప్రయోజనం పొందలేకపోయారు. మన కనేక భావాలుఉన్నాయి. కాని మన మనస్సులలో కొత్త భావాలను చొరనివ్వం. అందువల్లనే భారత్ వెనుకబడింది. ఆసియా వెనుకబడింది. పాశ్చాత్యులు అభివృద్ధి సాధించి పరిపాలిస్తూ వచ్చారు. అమెరికా అభివృద్ధిచెంది పాశ్చాత్య రాజ్యాలను మించిపోయింది. ఇప్పుడు ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అవగాహన చేసుకోవటం ద్వారా మాత్రమే అనంత సమాజ సంపదలుగల ఆసియా దేశాలు అభివృద్ధి చెందగలవు' అని ప్రధాని అన్నారు.

డా॥ విశ్వేశ్వరయ్య సేవలను ప్రస్తుతిస్తూ శ్రీ నెహ్రూ ఒక దేశభక్తుడి ఆదర్శానికి ఆదామ్‌స్మిత్‌కీ, సెదర్లాండ్ స్థితిపుని ఇక్కడి అతిశయపు రాయబారికి జె. హెచ్. బోయ్‌జెవ్ పోల్చాంటు వ్యాఖ్యలనీ ఉదాహరించి చెప్పారు.

ఇది ఇట్లాఉండగా, ఇరియన్‌లో పచ్చివారు తావామేరా అనేచోట నిర్మించిన చాలామంది ఇండోనేషియన్లను స్థానికప్రజలు కొలు తిలుపులు పగలగొట్ట విడిచిపెటారని ఇండోనేషియా వార్తాసంస్థ ప్రకటించింది. ఆవారి ఆచద్దమనీ జైలులోని వారిని ఎప్పుడో మా చోటికి తిరిలించటమైందనీ దచ్చివారు ప్రకటించారు.

తమిళ పార్యపణాళిక

డా॥ రామకృష్ణారావు సహాయానికి యు. పి. లేఖ

లక్నో, జూలై 12: 3 దక్షిణాది భాషలను నేర్చే పథకంక్రింద తమిళ పాఠ్య ప్రణాళికను తయారు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వానికి సాయపడవలసిందిగా కోరుతూ యు. పి. విద్యామంత్రి, ఆచార్య జుగల్ కిషోర్, మాజీ గవర్నర్ డా. బూర్గుల రామకృష్ణారావుకు లేఖ వ్రాశారు.

ఈ పథకం త్వరలో యు. పి. లోని 10 పట్టణాలలో ప్రవేశపెట్టబడుతున్నది.

ఈ భాషలను నేర్చటానికి యు. పి. కి. రావటానికి సమ్మతించే దక్షిణ భారత ప్రభుత్వ సర్వీసులోవున్న ఉపాధ్యాయుల జాబితాను కూడా వారు కోరారు.

శ్రీ రావు సమాధానం రాగానే, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను పంపవలసిందిగా మద్రాస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను కోరనున్నది.

మహాపథ ప్రణాళికలో టెలివిజన్ కేంద్రాలు

ముఖ్య నగరాలలో నెలకొల్పనున్నట్లు సమాచారమంత్రి శ్రీ గోపాలరెడ్డి వెల్లడి

బొంబాయి, జూలై 16: తృతీయ ప్రణాళికాకాలంలో దేశంలోని ముఖ్య నగరాలలో టెలివిజన్ కేంద్రాలను నెలకొల్పే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర రేడియో సమాచారశాఖామంత్రి డా. కె. వి. గోపాలరెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

సమాచారశాఖమంత్రి, డా. గోపాలరెడ్డి, ఉపమంత్రి శ్రీ శ్యామనందన్ గౌరవార్థం ఇండియన్ మహిళా సంఘం ఇండియా నేడిక్కడ విందు చేసింది. ఆ సందర్భంలో డా. గోపాలరెడ్డి మాట్లాడుతూ మొదటి టెలివిజన్ కేంద్రం బొంబాయిలో స్థాపించబడుతుందని ఈ కేంద్రాలు నెలకొల్పడానికి జపాన్, బ్రిటన్, మరికొన్ని ఇతర దేశాల వారు ముందుకువచ్చారని తెలిపారు.

భారతదేశంలో రేడియో, చలనచిత్రాలు, పత్రికలు సామాన్యప్రజలకు విజ్ఞాన అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నాయని, 24 లక్షల రేడియో లైసెన్సుదారులున్నారని, 50 లక్షల మంది పత్రికల సందాదారులున్నారని వెల్లడించారు.

ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షులు, కేంద్ర వాణిజ్యపరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అతిథులకు స్వాగతమిస్తూ, రేడియో, సినిమా ఈరెండూ ఒక దేశానికి చెడులు కల్గిస్తాయంటారని, రేడియో కార్యక్రమాలు సమాచారానికేగాక, విజ్ఞానానికూడా తోడ్పడాలని చెప్పారు.

పశ్చిమ ఇరియన్‌పై సమాలోచనలు

వాషింగ్టన్ సమీపంలో రహస్యంగా జరుగుతున్న వైనం

వాషింగ్టన్, జూలై 14: పశ్చిమ ఇరియన్ సమస్యపై ఇండోనేషియా, నెదర్లాండ్స్ ప్రతినిధుల సమాలోచనలు మళ్లీ నిన్న రాత్రి ప్రారంభమై, కొనసాగుతున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి రాత్రి అన్నారు.

ఈ సమీపంలోనే ఒకచోట ఈ సమాలోచనలు సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ సమక్షాన రహస్యంగా జరుగుతున్నవనీ, ఇండోనేషియా తిరుపు రహస్యంలో ఆ దేశపు రాయబారికి ఆదామ్‌మాలిక్, నెదర్లాండ్స్ తిరుపున ఇక్కడి అతిశయపు రాయబారి జె. హెచ్. బోయ్‌జెవ్ పాల్గొంటున్నారనీ అధికారులు చెప్పారు.

ఇదివరకు ఇరియన్‌లో పచ్చివారు తావామేరా అనేచోట నిర్మించిన చాలామంది ఇండోనేషియన్లను స్థానికప్రజలు కొలు తిలుపులు పగలగొట్ట విడిచిపెటారని ఇండోనేషియా వార్తాసంస్థ ప్రకటించింది. ఆవారి ఆచద్దమనీ జైలులోని వారిని ఎప్పుడో మా చోటికి తిరిలించటమైందనీ దచ్చివారు ప్రకటించారు.

మన్నికైన కేలి-క్లాత్ చేతి రుమాళ్లు



నేత మరియు అద్దకములో ఆకర్షణీయమైన డిజైనులవి ధారకు ఉన్నాయి...పిల్లల పక్కబట్టలు కూడా.

కేలికో మిల్స్, అహ్మదాబాదు.

Bulip. ca 369 Tel

ఈ పద్ధతిలో తప్పకుండా వాడండి

'ZEPHROL'

పెట్రోల్ కూడా సరిగ్గా పనిచేయడం

మెడ్ అండ్ కెమికల్ కార్పొరేషన్

ఎస్. ఎఫ్. పంపులను అమర్చుకొని మీఫలనాయమును అధికపరుచుకోండి

MONO BLOCK SET

SF PUMPS AVAILABLE IN ALL SIZES.

సుబ్బయ్య ఫౌండ్రి

పాపనాయకన్‌పాళెం

కోయంబత్తూరు-1

గ్రామ్స్: ఫౌండ్రి

ఫోన్: 2935

బ్రాంచీలు:

మద్రాసు, సేలం & విల్లుపురం

సమితి అధ్యక్షపదవి

జుల్ఫుకార్‌ఖాన్‌కు జోర్డాన్ మద్దతు

అమ్మాన్, జూలై 13: పశ్చిమ రాజ్యసమితి సర్వ ప్రతినిధిసభ వచ్చే సమావేశపు అధ్యక్షపదవికి పాకిస్తాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జుల్ఫుకార్‌ఖాన్ అభ్యర్థిత్వాన్ని జోర్డాన్ బలపర్చుతుందని నిన్న నిక్కడి అధికారిత్వా ప్రకటించారు.

అఖిలభారతస్థాయిలో మూడు అదనపు ఉద్యోగశాఖల సృష్టి

ఆరునెలలు గడిచినా రాష్ట్రాలనుంచి సమాచారమేదీలేని వైనం

న్యూఢిల్లీ, జూలై 13: అఖిలభారతస్థాయిలో అదనంగా మూడు ఉద్యోగశాఖలను సృష్టించాలని నిర్ణయించి, వాటి తాలూకు ముసాయిదా ప్రతిపాదనలను వివిధరాష్ట్రాలకు బట్వాడాచేసి ఆరునెలలు గడిచినప్పటికీ, ఇంతవరకు ఏరాష్ట్రమూ తన అభిప్రాయాన్ని పంపియుండలేదని తెలుస్తోంది.

భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణంవల్ల ఐక్యతకు భంగం కలిగించే ప్రవృత్తులను అరికట్టడానికి అఖిలభారతస్థాయిలో కొన్ని ఉద్యోగశాఖలను ఏర్పాటుచేయాలని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం ఇదివరకే సిఫార్సుచేసింది. ముందటో ఈ ప్రతిపాదనకు వ్యతిరేకత కనపడినప్పటికీ, క్రమక్రమంగా రాష్ట్రాలు ఇందుకు అంగీకరించాయి.

ఆ తరువాత క్రిందటేడాది జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలోను, అటు సమీపట జరిగిన జాతీయసమైక్యతా సమావేశంలోను మూడు అఖిలభారత ఉద్యోగశాఖలను ఏర్పాటుచేయాలని నిర్ణయం చేయబడింది. ఆమూడు అఖిలభారత ఆటవీశాఖ, అఖిలభారత వైద్యశాఖ, అఖిలభారత ఇంజనీరింగ్ శాఖలకు చెందినవి. ముఖ్యమంత్రులందరూ ఈ మాటనకు ఏకగ్రీవాలుకాదాన్ని తెలిపారు. జాతీయసమైక్యతా సమావేశంలోకూడా దానిని అంగీకరించారు. ఆమీమట్ట రాజ్యపథలో రాజ్యాంగంలో 312 వ మాత్రం క్రింద ఒక తీర్మానాన్ని చేసి, మూడు ఉద్యోగశాఖలను సృష్టించడానికి కేంద్రానికి అధికారమిచ్చారు.

ముసాయిదా ప్రతిపాదనలను పంపితిరుగా తన దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రాంతీయ మండలాల సమావేశంలో ఈ విషయం [illegible] చర్య తీసుకోవలని విజ్ఞప్తి చేశా[illegible] ఇంతి జరిగినప్పటికీ రాష్ట్రా[illegible] ఎటువంటి సమాధానమూ రాలేదని [illegible]

భూమిశిస్తు బిల్లుకు అఖిలపక్ష ప్రతిఘటన

జులై 17 న మహాసభ ప్రతిపక్ష నాయకుల సన్నాహం

హైదరాబాదు, జూలై 13: ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు బిల్లును ముక్తకంఠంతో ప్రతిఘటించి సంఘటనోద్యమాన్ని లేవదీయడానికి జూలై 17 సాయంత్రం 7 గంటలకు ప్రతాపగిరి శాలలో అఖిలపక్ష మహాసభ జరుగబోతున్నది.

అన్ని రాజకీయపార్టీల వివిధ ప్రజాహిత సంస్థలు పలువురు రాజకీయ నాయకులు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ ఒకప్రక్క ప్రత్యక్ష పరోక్షపు పన్నులతో ప్రజలను కుంగదీస్తూ ఇప్పుడు తిరిగి రైతాంగంపై రు. 10,12 కోట్ల శిస్తును విధిస్తున్నారని తెలియజేశారు. శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథం హైదరాబాదు విద్యుచ్ఛక్తి కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహదేవ్ సింగ్ ప్రభృతులు కలసి ఈక్రిందివారుకూడా సంయుక్త ప్రకటనలో సంతకాలుచేశారు: ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ముకుందరెడ్డి, ప్రజాస్వామ్య యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు పాపట్లసత్యం, శ్రీ మక్దుమ్ మొహియుద్దీన్, రిపబ్లికన్, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. విశ్వేశ్వరరావు, రిపబ్లికన్, వ్యవసాయ [illegible] ప్రతినిధులు శాసన సభ్యులు [illegible] రామాపయ్య, శ్రీ వాసి [illegible] సోషలిస్టు [illegible] శ్రీ బద్రీనాథ్, డా [illegible]

* ప్రయాణపు మెలుకువలు



బీహారు కేరళ రాష్ట్రాలలో విపరీత వర్షాలు, వరదలు

ముగ్గురి మృతి: లక్షలాది నిరాశ్రయులు

పాట్నా, జూలై 13: బీహారు, కేరళ రాష్ట్రాలలో వర్షాలు, వరదలు ఇంకా తీరు ముఖంపట్టలేదు. ముఖ్యంగా బీహారులో వరదలమూలంగా లక్షలాదిప్రజలు బిలబడడానికి నీడలేక, తినడానికి తిండి లేక కట్టుబట్టలతో బయటపడుతున్నారు.

మహానదీ వరదతరదలలో ముగ్గురు వ్యక్తులు చనిపోయినట్లు తెలుస్తోంది. 10 గంటలలో కుండపోతగా వర్షం కురవడంవల్ల మహానదీ హఠాత్తుగా పొంగి జిల్లా ప్రాంతమంతటినీ జలమయంచేసివేసింది.

గండక్. నీరిచేత భాగ్మతి, వాటి ఉపనదులలో వరదలువచ్చి 7, 8 లక్షల మంది ప్రజలను నిరాశ్రయులనుచేశాయి. చంపారణ్ జిల్లాలో 2 లక్షల ఎకరాల పరిపంట పాడైనమయిపోయింది. సగ్రలేయగ్రజ్ పంచదార ఫ్యాక్టరీ గిడ్డంగిలో దాచిన యియ్యబడ్డాల చక్కెర నీటి పాలయింది.

కోటాయంజిల్లాలో మెరకప్రాంతాలలో నీటిమట్టం ఇంతగా నప్పటికీ పల్లపు ప్రాంతాలలో నీటిమట్టం హెచ్చినట్లు తెలుస్తోంది. కొట్టాయంనుంచి బస్సులు, రైళ్ళ రాకపోకలు బందయిపోయాయి వరదల వల్ల జనవస్తువు, ఆస్తి నష్టం వివరాలు ఇప్పుడిప్పుడే వివిధ ప్రాంతాలనుంచి చేరుతున్నాయి. ఆర్థికాధికారులు వరద బాధితుల సహాయానికి చర్యలు తీసుకుంటున్నారు. గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఎర్నాకులంలో మకాం చేశారు. తమ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు.

శ్రీరంగనూరు తాలూకా తీర ప్రాంతంలో వరదపరిస్థితి చేతులు దాటిపోయి అధ్వాన్నంగా వుందని తెలుస్తోంది. దాదాపు పయ్యి కుటుంబాలను ఈ ప్రాంతంనుంచి సురక్షిత ప్రదేశానికి చేర్చారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Kadhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras 1 Editor S Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad. 5703.